ప్రజాశక్తి

మంగళవారం 10 జనవరి 2023   8 పేజీలు

గుంటూరు   పల్నాడు

రబీ సాగుకు వెనకడుగు

వెంటాడిన ఖరీఫ్ నష్టాలు - రెండో పంటగా జొన్న, మొక్కజొన్న సాగుకు సంశయం

నరసరావుపేట మండలం పెట్లూరివారిపాలెంలో రబీ వరినాట్లు వేస్తున్న కూలీలు

నరసరావుపేట మండలం అర్వపల్లిలో ఖాళీగా ఉన్న పొలాలు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

రబీ పంటల సాగుకు కాలం ముగింపు దశకు చేరుకుంటున్నా రైతులు సేద్యానికి ఈసారి ఉత్సాహంగా ముందుకు కల్లేని పరిస్థితి నెలకొంది. అక్టోబరు 10వ తేదీతో ఖరీఫ్ సీజన్ ముగిసి రబీ సీజన్ ప్రారంభం అవుతుంది. రబీ సీజన్ ప్రారంభమై మూణ్ణెల్లు దాటినా గుంటూరు, పల్నాడు జిల్లాల్లో సాగు మందగమనంగానే ఉంది.

గుంటూరు జిల్లాలో 1.80 లక్షల ఎకరాల్లో రబీ పంటలు వేస్తారని అధికారులు అంచనా వేయగా ఈనెల ఇప్పటి వరకు కేవలం 52 వేల ఎకరాల్లోనే వివిధ రకాల పంటలు వేశారు. పల్నాడు జిల్లాలో 1.38 లక్షల ఎకరాల్లో సాగు జరుగుతుందని అంచనా వేయగా కేవలం 59 వేల ఎకరాల్లోనే సాగైంది. కృష్ణా డెల్టా పరిధిలో మొదటి పంటగా వరి సాగు చేసిన రైతులు రెండో పంటగా వరి నూర్పిడి చేసిన, కోసి కుప్పలు వేసిన వెంటనే జొన్న, మొక్కజొన్న, మినుము, పెసర పంటలను సాగు చేస్తారు. ఈ ఏడాది ఇప్పటికే 90 శాతానికిపైగా విస్తీర్ణంలో వరికోతలు పూర్తయినా రైతులు ఆశించిన స్థాయిలో రబీ పంటలు వేయలేదు. 2700 ఎకరాలలో వరి సాగవుతుందని అంచనా వేయగా కేవలం 300 ఎకరాల్లోనే వేశారు. 55 వేల ఎకరాల్లో జొన్న సాగు చేస్తారని భావించగా కేవలం 5,500 ఎకరాల్లోనే వేశారు. మొక్కజొన్న 51 వేల ఎకరాలకు గాను కేవలం 25 వేల ఎకరాల్లోనే వేశారు. ముతకధాన్యాలు లక్ష ఎకరాల్లో సాగు చేస్తారని అంచనా వేయగా కేవలం 33 వేల ఎకరాల్లోనే వేశారు. 25 వేల ఎకరాల్లో శనగ పంట వేయాల్సి ఉండగా 14 వేల ఎకరాల్లో, పెసర 26 వేల ఎకరాలకు గాను మూడు వేల ఎకరాల్లో, మినుము 16 వేల ఎకరాలకు గాను 5 వేల ఎకరాల్లో వేశారు.

పల్నాడు జిల్లాలో 68 వేల ఎకరాల్లో వరి సాగు జరగాల్సి ఉండగా 7200 ఎకరాల్లోనే వేశారు. మొక్కజొన్న 20 వేల ▶ 2లో

పునాదిలోనే నిలుస్తున్న ఇళ్లు

లే అవుట్‌ను పరిశీలిస్తున్న కెఎస్ లక్ష్మణరావు, పాశం రామారావు

- ఒక్కో ఇంటికి రూ.5 లక్షలివ్వాలి
- లే అవుట్‌లలో సదుపాయాల లేమి
- ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు
- ప్రత్తిపాడు లే అవుట్‌లో పరిశీలన

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

జగనన్న కాలనీలో ఇల్లు నిర్మించుకోవాలంటే లబ్ధిదారులకు ప్రభుత్వం ఇచ్చే రూ.1.80 లక్షలు ఏ మాత్రమూ సరిపోదని, కనీసం పునాది వేసుకోవడానికీ చాలదని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు అన్నారు. సిమెంట్, ఇనుము, ఇసుక ధరల పెరుగుదల నేపథ్యంలో ఒక్కో ఇంటికి రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గ కేంద్రమైన ప్రత్తిపాడులోని లే అవుట్‌ను వారు సోమవారం పరిశీలించి స్థానికంగా ఉన్న లబ్ధిదార్లతో మాట్లాడి పలు వివరాలు సేకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చే మొత్తంతో ఇంటి నిర్మాణం పూర్తవ్వక చాలా మంది పునాది దశలోనే పనులను ఆపేయాల్సి వస్తోందని అన్నారు. దీనికితోటు లే అవుట్‌లలో సరైన సదుపాయాల్లేక నిర్మాణాలకు వెనకంజ వేస్తున్నారని, ఇప్పటికే ప్రారంభించిన వారు అప్పులు చేసి పనులు చేయించుకుంటున్నారని, అవికూడా దొరకని వారు పనులను ఆపేస్తున్నారని చెప్పారు. లే అవుట్లలో సరైన రహదార్లు, డ్రెయినేజీ వ్యవస్థ లేదని, ఈ కారణంగా ఇంటి నిర్మాణం పూర్తయిన వారు గృహ ప్రవేశాలు చేసుకోలేకపోతున్నారని చెప్పారు. పరిశీలనలో సిపిఎం నాయకులు బి.లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

నా పొలం మునిగిపోతోంది..

లే అవుట్ వేయడం వల్ల తమ పొలం మునిగిపోతోందని, దీనికి పరిష్కారం చూపాలని ▶ 2లో

నూతన కార్యవర్గం

లౌకికవాద పరిరక్షణకు ఐక్య ఉద్యమాలు

ఆవాజ్ రాష్ట్ర మహాసభ పిలుపు - 30 మందితో నూతన కమిటీ ఎన్నిక

మాట్లాడుతున్న తెలంగాణ కార్యదర్శి అబ్బాస్

ప్రజాశక్తి-గుంటూరు

మైనార్టీలపై బిజెపి ప్రభుత్వ దాడికి వ్యతిరేకంగా, ముస్లిముల సాధికారత కోసం లౌకిక, ప్రజాస్వామ్య వాదులందర్నీ కలుపుకొని ఐక్య ఉద్యమాలు చేయాలని అవాజ్ రాష్ట్ర మహాసభ పిలుపునిచ్చింది. గుంటూరు లాల్‌జాన్ భాషా షాదిఖానాలో రెండ్రోజులపాటు నిర్వహించిన ఆవాజ్ రాష్ట్ర రెండో మహాసభ సోమవారం ముగిసింది. ఎమ్‌డి.ముర్తుజా ప్రాంగణంలో ఎస్.ఎ.సుభాన్, ఎస్.కె జిలానీ, అష్రాఫ్, రషీద్ అధ్యక్షవర్గంగా వ్యవహరించిన మహాసభలో ఆవాజ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎం.ఎ.గఫూర్, ఉమ్మడి రాష్ట్ర కార్యదర్శి, ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఎమ్‌డి.అబ్బాస్ పాల్గొని ప్రసంగించారు. ముస్లిముల సంక్షేమం, ఆర్థిక, ఉర్దూ బాష అభివృద్ధి తదితర అంశాలపై తీర్మానాలను మహాసభలో ఆమోదించారు.

రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఎస్.ఎ.సుభాన్, ఎం.ఎ.చిష్టీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా ఎస్ఎకె జిలానీ, షేక్.అబుబకర్, సహాయ కార్యదర్శులుగా షేక.యాజ్‌దాని, ట్రెజరర్‌గా ఎంఎఎ అష్రఫ్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా షేక్.రసూల్, షేక్.రఫి, పి.ఇక్బాల్ హుస్సేన్, ఎండి.షరీఫ్, షేక్.భాషా, షేక్.ఖాసింవలి, షేక్.మస్తాన్‌వలి, వన్నూర్ వలిఖాన్, షేక్.బాబులాల్, పి.చాంద్‌బాష, ఫరూక్, ఎస్.ముష్కిన్‌వలి, అబ్దుల్లా, షేక్.యాసీన్, సయ్యద్ హుస్సేన్, నిజాముద్దీన్, ఎస్.ఎం.హుస్సేన్, షేక్.ఫిరోజ్, ఇర్ఫాన్, అమ్రోస్, మహబుజారా ఎన్నికయ్యారు.

నూతన అధ్యక్ష, కార్యదర్శులు సుభాన్, చిష్టీ మాట్లాడుతూ ప్రభుత్వాలు మైనార్టీలను ఓటు బ్యాంకుగా చూడకుండా వారి సాంఘిక, ఆర్థిక అభివృద్ధికి కృషి చేయాలని ▶ 2లో

సమీక్షలో మాట్లాడుతున్న పల్నాడు జిల్లా కలెక్టర్

ఉగాది నాటికి ఇళ్ల నిర్మాణం పూర్తవ్వాలి

అధికారులకు పల్నాడు జిల్లా కలెక్టర్ ఆదేశం

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

పేదలందరికీ ఇళ్ల పథకం కింద గృహ నిర్మాణాలను ఉగాది నాటికి పూర్తి చేయాలని అధికారులను పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ ఆదేశించారు. జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణం, అప్షన్-3 కింద చేపట్టిన గృహ నిర్మాణం, ఎంఎంఎవై గృహ నిర్మాణం తదితర పనులు, పురోగతిపై కలెక్టరేట్‌లోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్పందన హాలులో వివిధ శాఖల ▶ 2లో

కోడిపందేలు ఆడితే కఠిన చర్యలు : ఎస్పీ

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

సంక్రాంతి సందర్భంగా ఎవరైనా కోడిపందేలు, పేకాట, అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని గుంటూరు జిల్లా ఎస్‌పి ఆరిఫ్ హాఫీజ్ హెచ్చరించారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన జారీ చేశారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి పోలీస్‌స్టేషన్ పరిధిలో ప్రత్యేక సిబ్బందితో నిఘా ఏర్పాటు చేశామని, కోడి పందేలు, పేకాట శిబిరాలు పట్ల ముందస్తు సమాచారం తెలుసుకొని అలాంటి సమయంలో ఆయా స్థావరాల సమాచారం తెలిసి వేంటనే తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే స్థావరాలను ముందుగానే తెలుసుకొని ఆ ప్రదేశాలలో ఎప్పటికప్పుడు పోలీస్ నిఘా ఉంటుందని పేర్కొన్నారు. వీరిని ముందుగా గుర్తించి బైండవర్ చేస్తామని, బైండోవర్ చేసిన తర్వాత కూడా వారు తీరు మార్చుకోకుంటే న్యాయస్థానం ఎదుట హాజరు పరిచి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

సచివాలయ మహిళా పోలీసులకు అవగాహన

ప్రజాశక్తి-నాదెండ్ల

స్థానిక పోలీస్ స్టేషన్‌లో గ్రామ సచివాలయ మహిళా పోలీసులకు సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, ప్రభుత్వ రంగ బ్యాంకుల సేవలపై అవగాహన కల్పించారు.రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో యూనియన్ బ్యాంక్ ఆర్థిక సహకారంతో సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్‌ఫర్మేషన్ సౌజన్యంతో నడుస్తునన ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ద్వారా సోమవారం ఈ కార్యక్రమం నిర్వహించారు. సైబర్ నేరాలు, ఆర్థిక మోసాలు ఏ విధంగా జరుగుతాయో తెలియజెప్పేందుకు ఈ తరహాలో జరిగిన సంఘటనల గురించి ప్రస్తావించారు. సంస్థ కౌన్సిలర్ రవిరాజు,పృథ్వీరాజులు అవగాహన కల్పించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్థానిక ఎస్సై భాస్కరరావు మాట్లాడుతూ సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాల గురించి సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్సర్మేషన్ అందించే విలువైన సమాచారాన్ని మహిళా పోలీ సులు క్షేత్రస్థాయిలోకి తీసుకువెళ్లి ప్రజలను చైతన్య పరచాలని సూచించారు. మండలంలోని అన్ని గ్రామాల సచి వాలయ మహిళా పోలీస్ సిబ్బందితోపాటు మురళీకృష్ణ, బి.నాగరాజు పాల్గొన్నారు.

కొలనుకొండలో కార్డన్ సెర్చ్

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ఎంటిఎంసి పరిధిలోని కొలనుకొండలో సోమవారం తాడేపల్లి పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. పేకాటలు, కోడిపందాలు నిర్వహించిన వారిపై కఠిన చర్యలు తప్పవని సిఐ శేషగిరిరావు హెచ్చరించారు. తాడేపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో పందెం కోళ్ళు పెంచే వారిపై కూడా నిఘా ఉంటుందని అన్నారు. ఇప్పటికే కొన్ని ప్రత్యేక టీమ్ లతో నిఘా ఉన్నట్లు చెప్పారు. దశలవారీగా ప్రతి గ్రామంలో కార్డన్ సెర్చ్ ఉంటుందని, గంజాయి, నిషేధిత గుట్కాలు, బెల్ట్ షాపులపై ప్రత్యేక నిఘా ఉంటుందని అన్నారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించినా, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్డన్ సెర్చ్‌లో ఎస్‌ఐలు శ్రీనివాసరావు, నారాయణ, రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

జాన్ డేవిడ్ సేవలు ఆదర్శనీయం

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పేదలతో పాటు వివిధ వర్గాల అభ్యు న్నతి కోసం కృషి చేసిన డాక్టర్ జాన్ డేవిడ్ సేవలను ఆదర్శంగా తీసుకో వాలని ఏఎంజి సంస్థ డైరెక్టర్ డాక్టర్ అరుణ్ కుమార్ మహంతి అన్నారు. ఏఎంజి, వేద, ఫార్ కార్నర్స్ సంస్థల వ్యవస్థాపకులు డాక్టర్ జా న్ డేవిడ్ వర్ధంతిని వ్యవస్థాపక దినో త్సవంగా సోమవారం నిర్వహించారు. ఏ ఎం జి సంస్థ ప్రాంగణంలో జరిగిన సభలో అరుణ్ కుమార్ మహం తి మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న వారి ని ఆదుకోవాలి అని దేవుడు చూపిన మార్గం మేరకే డాక్టర్ జాన్ డేవిడ్ సంస్థలను స్థాపించారన్నారు. డిప్యూటీ డైరెక్టర్ కేజియ మహంతి తదితరులు పాల్గొన్నారు.

జీయర్ ఆశ్రమానికి బెదిరంపు లేఖ

ప్రజాశక్తి-తాడేపల్లి

దళిత హక్కుల పోరాట సమితి పేరుతో సీతానగరంలోని జీయర్ ఆశ్రమానికి సోమవారం బెదిరింపు లేఖ అందింది. దేవాలయాల్లో దళితులకు ఉద్యోగాలు ఇవ్వడంలేదని, ప్రాధాన్యత అంతకంటే లేదని, ఉపన్యాసాల్లో చెప్పే మాటలు ఆచరణకు నోచుకోవడంలేదంటూ ఈ లేఖను జీయర్ ఆశ్రమానికి రిజిష్టర్ పోస్టులో పంపారు. ఈ నెల 10వ తేదీ మంగళవారం సీతానగరంలోని శ్రీమన్నారాయణ చిన్నజీయర్ ఆశ్రమాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. దళితులంటే చిన్నచూపు చూస్తున్న వారికి తమ సత్తా చూపిస్తామని హెచ్చరించారు. దీనిపై జీయర్ ఎడ్యుకేషన్ ట్రస్టు నిర్వాహకులు పి.వెంకటాచార్యులు తాడేపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు స్వీకరించిన తాడేపల్లి సిఐ సాంబశివరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు. జీయర్ ఆశ్రమం ప్రాంతంలో పోలీస్ పికెట్ ఏర్పాటు చేస్తామని తెలిపారు.

వండర్ బుక్ ఆఫ్ రికార్డులో కూచిపూడి నాట్య కళాకారులు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

వండర్ బుక్ ఆఫ్ రికార్డులో స్థానం పొందిన మల్లాల ధరణి

వండర్ బుక్ ఆఫ్ రికార్డులో పాల్గొన్న కూచిపూడి నాట్య కళాకారులు

సత్తెనపల్లి పట్టణానికి చెందిన కూచిపూడి నాట్య కళాకారులు వండర్ బుక్ ఆఫ్ రికార్డులో స్థానం పొందారు. పల్నాడు జిల్లా సత్తెనపల్లి శ్రీతారక్ ఛత్రపతి నాట్య కళానిలయం కూచిపూడి నాట్య విద్యార్థులు హైదరాబాద్ లో జరిగిన వండర్ బుక్ ఆఫ్ రికార్డులో స్థానం పొందారు. హైదరాబాద్ లోని తెలంగాణ సరస్వతి పరిషత్ నందు విజయ మాధవి సాంస్కృతిక సేవాసమితి ఆధ్వర్యంలో జరి గిన వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ లో పాల్గొన్నారు. 225 మంది కళాకారులు నిరంతరాయంగా 6 గంటలపాటు నృత్యం చేశారు. సత్తెనపల్లి కూచిపూడి నాట్య కళాకారులతో పాటు వివిధ ప్రాంతాల నుండి కళాకారులు శాస్త్రీయ జానపద సంగీత నృత్యోత్సవాల్లో పాల్గొన్నారు. నాట్యా చార్యులు తేనేటి కరుణాకర్ నేతృత్వంలో కూచిపూడి నాట్యంలో శిక్షణ పొందిన విద్యార్థులు పావని, ధరణి, నిఖిత, లితికా,దివ్య శ్రీ, చరిష్మా,తులసి, యువ హర్శి నీ, దీప్తి శ్రేయ, విస్స్వగ్న వండర్ బుక్ ఆఫ్ రికార్డులో స్థానం పొం దారు. ఈసందర్భంగా తేనేటి కరుణాకర్ ను విజయ మాధవి సాంస్కృతిక సేవా సమితి నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. వండర్ బుక్ ఆఫ్ రికార్డులో స్థానం పొం దిన కూచిపూడి నాట్య కళాకారులను పలువురు సాహితీ వేత్తలు తల్లిదండ్రులు అభినందించారు.

కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ

ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-తెనాలి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం తెనాలి యూనిట్ రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ సోమవారం ఆవి ష్కరించారు. యూనిట్ అధ్యక్షులు కొంగల రవికుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలి పారు. కార్యక్రమంలో దుగ్గిరాల యూనిట్ అధ్యక్షులు అందె బాలచంద్రమౌళి, సహాధ్యక్షులు వంకదార సుబ్బారావు, డీఎస్ సుదర్శనశాస్త్రి పాల్గొన్నారు.

ఏకగ్రీవాలను రద్దుచేసి పోటీ చేసి గెలుస్తారా?

బెల్లంకొండ లో అధికారపక్షంలో ప్రతిపక్షం

ప్రజాశక్తి - బెల్లంకొండ

ఏకగ్రీవాలతో పదవులు అనుభవిస్తున్న బెల్లంకొండ మండల ఎంపీపీ పద్మ వెంకటేశ్వర్ రెడ్డి రాజీనామా చేసి గెలిచే దమ్ముందా అని పాపాయపాలెం మాజీ ఎంపిటీసీ మర్రి వెంకట్రామిరెడ్డి ప్రశ్నించారు. మండలంలోని నాగిరెడ్డి పాలెంలోని మాజీ ఎంపీపీ చంద్రారెడ్డి ఇంట్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారం అడ్డం పెట్టుకొని బెల్లంకొండ మండలంలో వైసిపిని సర్వనాశనం చేస్తున్న మాట నిజం కాదా అని అన్నారు. అక్రమ మైనింగ్ , లిక్కర్ల మద్యం అమ్మకాలపై అవినీతికి పాల్పడుతుంది మీరు కాదా చేసే అవినీతికి సాక్షాలు చూపించమంటే ఎలా చూపిస్తారు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. డబ్బుంటే అధికారం దాసోహం కాదని ఎన్నో సంవత్సరాల నుండి పార్టీ కోసం పడిన కష్టం వల్లే ఈరోజు అధికారంలోకి వచ్చామని ఆరోపించారు.

బెజగం రవికుమార్‌కు విశిష్ట సేవా పురస్కారం

ప్రజాశక్తి-సత్తెనపల్లి: సత్తెనపల్లి పట్టణానికి చెందిన గజగం రవికుమార్ కు "తెలుగు తేజం" జాతీయ విశిష్ట సేవా పురస్కారం లభించింది. ఈమేరకు నల్గొండ జిల్లా చిట్యాల రాజరాజేశ్వరీ కల్యాణ మండపం లో ఆదివారం జరిగిన "పుడమి సాహితి వేదిక 4వ వార్షికోత్సవమును పురస్కరించుకొని ఈ పురస్కారం ఆయనకు ప్రదానం చేశారు. సత్తెనపల్లి కి చెందిన ఈ పురస్కారాన్ని, డాక్టర్ సరికొండ రమాదేవి, తెలగతోటి కోటేశ్వర రావులు కూడా అందుకున్నారు.పట్టణంలో వివిధ కళా పరిషత్తుల అధ్యక్ష, ఉపాధ్యక్ష కార్య దర్శులు , కళాకారులు, మిత్రులు, బంధువులు, శ్రేయోభిలాషులు వారిని అభినందించారు.

లౌకికవాద పరిరక్షణకు ఐక్య ఉద్యమాలు

(మొదటి పేజీ తరువాయి)

డిమాండ్ చేశారు. రాబోయే కాలంలో అన్ని వర్గాల ప్రజల్ని కలుపుకొని రాజ్యాంగం, లౌకిక వాదం పరిరక్షణకు పోరాడతామని తెలిపారు. మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.కుమార్ సౌహార్ధ సందేశం ఇచ్చారు. దేశంలో బిజెపి ప్రమాదం ఒక్క మైనార్టీల సమస్య కాదని, ప్రజలందరి సమస్యని పేర్కొన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చాక పెట్రోలు రేటు పెరిగిందని, జిఎస్‌టి బాదుడు ప్రారంభమైందని, నిత్యావసర సరుకుల ధరలు పెరిగాయని, దేశ అప్పు రూ.56 లక్షల కోట్ల నుండి రూ.110 లక్షల కోట్లకు పెరిగిందని వివరించారు. దేశం ప్రజలందరి ఆస్తికి సమానమైన ఆస్తి 63 మంది కార్పొరేట్ల చేతుల్లోనే ఉందని, ఈ అంశాలపై ప్రజలు ప్రశ్నించకుండా హిందూ, ముస్లిమ్ వివాదాలను బిజెపి తెరపైకి తెస్తోందన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి బిజెపి విధానాలపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఆవాజ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు షేక్.బాష, ఎస్ఎకె జిలానీ మాట్లాడుతూ మహాసభల విజయవంతానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. వివిధ కమిటీల్లో ఉండి పనిచేసిన ఎస్ఎఫ్ఐ, సిఐటియు, మెడికల్ రిప్స్, ఆవాజ్, బిల్డింగ్ వర్కర్స్, డివైఎఫ్ఐ తదితర సంఘాల కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

రబీ సాగుకు వెనకడుగు

(మొదటి పేజీ తరువాయి)

ఎకరాలకు గాను 26 వేల ఎకరాల్లో సాగైంది. ముతక ధాన్యాలు 22 వేల ఎకరాల్లో సాగు చేస్తారని భావించగా 25 వేల ఎకరాల్లో వేశారు. శనగ 30 వేల ఎకరాలకు గాను 17 వేల ఎకరాలు, పెసర 1500 ఎకరాలకు గాను కేవలం 120 ఎకరాల్లో, మినుము ఐదు వేల ఎకరాలకు గాను 650 ఎకరాల్లో సాగు చేశారు. గతేడాది కంటే ఈ ఏడాది శనగ సాగు గణనీయంగా తగ్గింది. శనగ ధరలు ఆశాజనకంగా లేకపోవడం వల్ల ఈ ఏడాది శనగ సాగుకు రైతులు పూర్తిస్థాయిలో ఆసక్తి లేదు.

పల్నాడు జిల్లాలో ఖరీఫ్‌లో 80 వేల ఎకరాల్లో ఏ పంటవేయకుండా ఖాళీగా ఉంచారు. నిర్దేశిత విస్తీర్ణంలో గుంటూరు జిల్లాలో కేవలం 28 శాతం, పల్నాడు జిల్లాలో 42 శాతం మేరకు సాగైనట్లు వ్యవసాయ శాఖ రూపొందించిన వారంతపు నివేదికలో పేర్కొన్నారు. గత ఖరీఫ్‌లో ఏ పంటలు వేయని భూముల్లో శనగ, జొన్న, మొక్కజొన్న సాగు చేస్తారని అధికారులు అంచనా వేయగా ఏ పంట వేసినా లాభం వచ్చే అవకాశం లేకపోవడంతో రైతులు ప్రధాన పంటల సాగుకు ఆసక్తి కనబర్చడం లేదు. డెల్టాలో కృష్ణాడెల్టా పరిధిలోని తెనాలి, పొన్నూరు, మంగళగిరి నియోజకవర్గాల పరిధిలో వరి సాగు 1.70 లక్షల ఎకరాల్లో వరి సాగు జరిగిన ఇదేస్థాయిలో రబీ పంటలు సాగు జరగాల్సి ఉండగా రెండో పంటగా జొన్న, మొక్కజొన్న,పెసర, మినుముకు రైతులు ముందుకు రాకపోవడానికి ఖర్చులు పెరగడం, ఆదాయం తగ్గడమేనని చెబుతున్నారు. మినుము, పెసర, శనగ పంటలు ఏదీ సరైన ధరలు లేకపోవడం వల్లే వీటి సాగుకు రైతులు వెనుకంజ వేశారు.

ఉగాది నాటికి ఇళ్ల నిర్మాణం పూర్తవ్వాలి

(మొదటి పేజీ తరువాయి)

జిల్లాస్థాయి అధికారులతో కలెక్టర్ సోమవారం సమీక్షించారు. జిల్లాలోని 28 మండలాల్లో గృహ నిర్మాణ శాఖ ద్వారా జరుగుతున్న ఇళ్ళ నిర్మాణాన్ని వేగవంతం చేయాలన్నారు. సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, గృహ నిర్మాణ శాఖ డివిజన్ అధికారులు పనుల్లో పూర్తిగా నిమగ్నమవ్వాలని చెప్పారు. జగనన్న కాలనీల్లో ఖాళీ స్థలాలు, ఇతర సమీప ప్రభుత్వ స్థలాల్లో ఉన్న ఖాళీలను గుర్తించి, టెక్స్ టైల్ యునిట్లు, ట్రైనింగ్ సెంటర్లు, ఫెసిలియేట్ పనులు కల్పించేందుకు అవకాశం ఉన్న స్థలాలను గుర్తించి ఆ వివరాలను వెంటనే తమ కార్యాలయానికి నివేదించాలన్నారు. సమావేశంలో జెసి శ్యామ్‌ప్రసాద్, గృహ నిర్మాణ శాఖ పీడీ వేణుగోపాలరావు పాల్గొన్నారు.

పునాదిలోనే నిలుస్తున్న ఇళ్లు

(మొదటి పేజీ తరువాయి)

ఎమ్మెల్సీ, సిపిఎం నాయకుల ఎదుట కోటి సూర్యం అనే రైతు ఆవేదనకు గురయ్యారు. లే అవుట్ పరిశీలనకు వెళ్లిన నాయకుల వద్ద తన ఆవేదనను వెలిబుచ్చారు. రైతుల వద్ద పొలాన్ని తీసుకుని లే అవుట్ వేశారని, దీంతో పొలాల్లోని నీరు ఎటూ వెళ్లడం లేదని తెలిపారు. గతంలో వర్షం పడినప్పుడు పై నుండి వచ్చే నీరు మొత్తం కింది పొలాలకు వెళ్లేదని, ఇప్పుడు ఆ అవకాశం లేక పంట మునిగి దెబ్బతిన్నాని చెప్పారు. దీనిపై అధికారులకు పలుమార్లు విన్నవించినా శాశ్వత పరిష్కారం చూపడం లేదని కలెక్టర్‌కు ఇచ్చిన అర్జీని చూపారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్సీ వెంటనే ఆర్‌డిఒను ఫోన్‌లో సంప్రదించగా తహాశీల్దార్, ఎఇని పంపించి సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు.

గుండెపోటుతో బస్సులో ప్రయాణికురాలు మృతి

ప్రజాశక్తి-తెనాలి

ఆర్టీసీ బస్సులో ప్రయాణికురాలు గుండెపోటుతో మృతి చెందింది. వివరాల ప్రకారం, దుగ్గిరాలకు చెందిన బిక్కు బాయి(60) సోమవారం ఉదయం గుంటూరు ఆసుపత్రికి వెళ్ళింది. తిరిగి గ్రామానికి బస్సులో బయలుదేరింది. గుంటూరు నుంచి నంది వెలుగు మీదుగా తెనాలి వెళ్లే బస్సు ఎక్కిన ఆమె, నంది వెలుగులో దిగి దుగ్గిరాలకు వెళ్లాల్సి ఉంది. ఈక్రమంలో బస్సు కొలకలూరు సమీపం లోకి రాగానే ఆమె గుండె పోటుకు గురైంది. కూర్చున్న సీట్లో నుంచి పక్కకు పడిపోయింది. ఇదిగమనించిన ప్రయాణికులు ఈ విషయం డ్రైవర్, కండక్టర్‌కు చెప్పారు. కొలకలూరు పిహెచ్‌సి వద్ద బస్సును ఆపి, ఆసుపత్రి సిబ్బందికి సమాచారం ఇచ్చారు. బిక్కుబాయ్‌ను పరిశీలించిన ఆసుపత్రి వారు అప్పటికే ఆమె మృతి చెందినట్లు చెప్పారు. మృతదేహాన్ని బస్సులోనే ఉంచారు. మిగిలిన ప్రయాణికులు ప్రత్యామ్నాయ పద్ధతిలో వెళ్లిపోయారు. ఆర్టీసీ సిబ్బంది, ఉన్నతాధికారులకు సమాచారమివ్వడంతో వారు ఘటన స్థలానికి చేరుకుని, వివరాలు నమోదు చేశారు. ఆమె కుటుంబసభ్యులకు ఈ సమాచారం అందజేశారు.

బస్సులో బిక్కు బాయి మృతదేహం

కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు : సిఐ

ప్రజాశక్తి-అమరావతి: సంక్రాంతి సందర్భంగా మండలంలోని గ్రామాలలో కోడి పందేలు, పేకాటలు, బెట్టిం గులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని సిఐ శివ ప్రసాద్ హెచ్చరించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు.

మిర్చి నిల్వలు

		బ్యాగులు
మిర్చి దిగుమతి	:	67,563
మిర్చి ఎగుమతి	:	58,741
మిర్చి నిల్వ	:	23,426

మిర్చి ధరలు

	రూపాయలలో
334	9,000 - 26,000
నెం.5	15,000- 25,500
273	18,000 - 26,000
341	12,000 - 26,000
4884	14,000 - 21,000
సూపర్ 10	18,000 - 23,800
నాన్ ఎసి	
తేజ	8,000 - 25,000
బడిగి	10,000 - 28,000
దేవనూరు డీలక్స్	12,000- 25,000
తాలుకాయలు	4,000 - 14,000
ఎసి	
334	10,000 - 27,000
341	13,000 - 13,000
తేజ	8,800 - 22,000
బడిగి	20,200 - 22,000
తాలుకాయలు	4,100 - 12,500

అంతరాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

ప్రజాశక్తి - రెంటచింతల: పగటిపూట రెక్కీ నిర్వహించి, రాత్రి సమయాల్లో ఇళ్లల్లోకి చొరబడి దోచుకోవడం, వీరి అలికిడికి ఎవరైనా నిద్రలేచి వస్తే వారిపై దాడులకు పాల్పడే ముఠాను పోలీసులు ఎట్టకేలకు అరెస్టు చేశారు. ఇద్దరు నిందితులను సోమవారం గురజాల కోర్టులో హాజరు పరచగా మెజిస్ట్రేట్ రిమాండ్ విధించినట్లు

ఎస్ఐ సమీర్ బాషా తెలిపారు. గత ఆగస్టు 18న మండల కేంద్రమైన రెంట చింతలలోని లూథరన్ చర్చి ఆవరణలో నివాస ముంటున్న ఒక టీచర్ ఇంట్లో దొంగతనానికి పాల్పడిన వేముల కోటేష్, మాతంగి కృష్ణవేణిలు 118 గ్రాముల బంగారం, రూ.5,000 ఎత్తుకెళ్లారు.వీరిపై తెలంగాణలోని చిట్యాల, హుజూర్‌నగర్, సూర్యాపేట, మిర్యాల గూడ తదితర ప్రాంతాల్లో 14 దొంగతనాల కేసులు ఉన్నట్లు సమాచారం. ప్రస్తుతం 52 గ్రాముల బంగారాన్ని వారి నుంచి స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. గురజాల డిఎస్పి జయరాం ప్రసాద్ నేతృత్వంలోని సిబ్బంది తిరుపతి, మిర్యాలగూడ, నల్గొండ తదితరు ప్రాంతాల్లో మకాం వేసి టెలిఫోన్ సిగ్నల్ ఆధారంగా నిందితులను పట్టుకున్నారు.

NOTICE
IN THE COURT OF THE HON'BLE PRL.SENIOR CIVIL JUDGE::GUNTUR
I.A.NO: 324 /2022 IN O.S.NO: 358/1995

Between:
P.Saraswathi ... Petitioner/Plaintiff
And
V.Ranganayakamma @ Satyavathi (Died) & Others ...Respondents/ Defendants
To,
R-3: Vepuri Seshagiri Rao, S/o.Janardhana Rao,
R-4: Vepuri Srinivasa Rao, S/o.Janardhana Rao,
R-5: Vepuri Siva Rama Krishna Prasad, S/o.Janardhana Rao,
R-7: Vepuri Aruna Jyothi, D/o.Janardhana Rao, All are R/o.Door No:8-8-113,3 rd line Nehru Nagar, Guntur.

పై నెంబరు దావాలోని I.A No:324/2022 పిటీషనును 1వ ప్రతివాది చనిపోయినందున ఆమె వారసులుగా 3 to 7 లను దావాలో ప్రతివాదులుగా చేర్చుమని దాఖలు చేసిన పిటీషనులో రెస్పాండెంట్స్ అయిన మీరు కోర్టు నోటీసులు తీసుకోనక కాలయాపన చేయుచున్నందున ఈ వార్త పత్రిక ద్వారా మీకు తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది: 23-01-2023 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ.గం. 10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోనవలెను. లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది: 23-01-2023

P.S.Devid George
పిటీషనర్/వాది తరపు అడ్వకేట్, గుంటూరు.

In The Court of the Honble XII ADOL District Judge at Vijayawada
MVOP No 96/2021

Between
Smt Davuluri Ratna Kumar and one other .... Petitioners
and
Pulletikurthi Viswanadh and one other .... Respondents
To,
Mangineni Naga Sai Babu,
S/o Venkateswarlu Hindu, Kapu
27 Years. D.No 1-42-25 Jandavari Street,
Nazarpet Tenali Town.
Guntur District (Respendent No2)

Please take Notice that the above M.Vop is filed by the petitioner for Compensation against you and Respondent No.1 The Honble court posted the above MVOP on 12-01-2023 for your apperance in this regard on 12-01-2023 at 10.30am. If you donot appear in person or through your Advocate on the said date the case will be hard and determined in your absence.

(By the order of the court)

Y.V. Hanumanthaa Rao
Chilaka Raj Kumar
Advocates, Vijayawada.

మహారాజశ్రీ తెనాలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.యస్.నెం.: 829/2022

బిట్టీన్
Kanakaparthi Ezra ..... వాది
ఎదిరి
Kancharla Akkeswara rao ...ప్రతివాది
TO,
Kancharla AkkeswaraRao,
POlice Constable S/o Sambaiah,
Bapatla Town Police Station, Bapatla.

పై నెంబరు దావాలో మీకు శ్రీ కోర్టుద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను అనేక పర్యాయములు సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు పంపవలసిననదగా పై కోర్టు వారు ఆర్డరు వేస్తు ది. 20-01-2023 వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదురు వాయిదా రోజు ఉదయం గం.10.30ని॥లకు మీరు స్వయంగా గాని, మీ తరుపు న్యాయవాది ద్వారా గాని శ్రీ కోర్టు వారి యొదుట హాజరై మీ అక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల సదరు దావాను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)
వాయిదా: 20-01-2023

బి.ప్రభాకరరావు
వాది తరుపు అడ్వకేటు, తెనాలి.
సెల్ నెం: 9642337777

మహారాజశ్రీ నరసరావుపేట అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో, నరసరావుపేట.
ఐ.పి నెం.33/2022.

బిట్వీన్.
1) జానపాటి శివరాం ....పిటిషనర్.
మరియు.
1) జవ్వాజి మల్లికార్జున్ రావు, 2) కనపర్తి వీరయ్య, 3) కనపర్తి బ్రహ్మయ్య, 4) కనపర్తి రుక్మిణమ్మ, 5) కన్నెదార బాపమ్మ, 6) కొండవర్తి సాంబయ్య, 7) కొండవర్తి గంగయ్య, 8) జవ్వాజి వెంకయ్య, 9) అర్వపల్లి సుధాకర్, 10) అర్వపల్లి పుల్లారావు, 11) జానపాటి సురేష్, 12) దగ్గుబాటి శ్రీనివాసరావు, 13) కనుమూరి హరిబాబు, 14) కాకర్ల జోజి బాబు, 15) కనుమూరి చిన్న హనుమయ్య, 16) బోట్ల నారాయణ, 17) కొల్లి అనురాధ, 18) ఒట్టికుంట సత్యనారాయణ, 19) పాపిశెట్టి చిన్న వీర బ్రహ్మం, 20) మాగం చిన్న ఆంజనేయులు, 21)జవాజి సీతారామయ్య, 22) రాళ్ల బండి విజయలక్ష్మి, 23) బొడ్డిపల్లి అమరయ్య, 24) బొడ్డిపల్లి అప్పారావు, 25) రుసుము బుజ్జిబాబు, 26) రుసుము సైదులు, 27) నర్రా శ్రీను, 28) ధర్మవళం వెంకట వీరయ్య, 29) కన్నెదార రామకోటమ్మ, 30) కనుమూరి నాసరయ్య, 31) బడిసిడి కాటంరాజు, 32) కొల్లి వెంకటేశ్వర్లు, 33) AX-APTEK-Company Kota Mahendra Finance Limited, 34) అఫీషియల్ రిసీవర్, గుంటూరు....రెస్పాండెంట్లు.

పై నెంబర్ ఇన్సాల్వెన్సి పిటిషన్‌లో రెస్పాండెంట్లకు పిటిషనర్ ఇవ్వాల్సిన బాకీలు చెల్లించలేని పరిస్థితిలో ఉండి సదరు పిటిషనర్‌ను ఇన్సాల్వెంటీగా ధ్రువీకరించమని పిటిషన్ దాఖలు చేసినందున సదరు ఇన్సాల్వెన్సీ పిటిషన్ చూపబడిన రెస్పాండెంట్లు కాకుండా ఇంకనూ ఎవరైనా ఉన్నాయెడల పై కోర్టు వారి ఎదుట ది. 20-01-23 న ఉదయం 10:30 ని.లకు ప్రత్యక్షంగా గాని న్యాయవాది గారి ద్వారా కానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియజేయడమైనది.
వాయిదా తేదీ. 20-01-23

ఇట్లు.
రాజారపు నరసింహారావు,
శావా బాబురావు,
న్యాయవాదులు, సత్తెనపల్లి, పల్నాడు జిల్లా.

ప్రకటన

నా క్లయింట్ మంగళగిరి వాస్తవ్యులు అయిన లేటు వూట్ల నాగేశ్వరరావు గారి కుమారుడు వూట్ల శివశంకరరావు వయస్సు 48 సం॥లు, వారి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ తండ్రి గారైన వూట్ల నాగేశ్వరరావు గారు వారి జీవిత కాలములో వారి స్వార్జితముగా సంపాదించిన ఆస్తులను గురించి ది. 05-02-2020వ తేదీన మంగళగిరి సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో 3వ పుస్తకం, నెం.21 ఆఫ్ బుక్ 3/2020రుగా వీలునామా రిజిష్టరు చేసియున్నారు. సదరు వూట్ల నాగేశ్వరరావు గారు ది.28-03-2020న స్వర్గస్తులైనారు. సదరు వీలునామా ప్రకారం ఈ దిగువ షెడ్యూలు ఆస్తి నా క్లయింట్‌నకు సంక్రమించినది. మా క్లయింట్ పట్టాదారు పాస్‌పుస్తకం పొందుటకు శ్రీయుత మంగళగిరి తహశీల్దార్ గారికి దరఖాస్తు చేయడమైనది. దీనిపై ఏమైనా అభ్యంతరములు కాని ఆక్షేపణలు గాని వున్నయెడల ఈ ప్రకటన తేదీ నుండి వారం రోజులలోపు తహశీల్దార్ వారి కార్యాలయంలో తెలియ పరచగలరు. అలా కాని యెడల నా క్లయింట్‌నకు యీ వీలునామా ద్వారా సంక్రమించిన స్థిరాస్తిలన్నింటికి సంపూర్ణ స్వాధీన హక్కులు కలిగియుండునని తెలియ జేయడమైనది.

షెడ్యూలు

1. మంగళగిరి మండలం, ఆత్మకూరు గ్రామం తాలూకు సర్వే నెం.91/A రు దాఖలా య.0.53 శెంట్లు మాగాణి భూమికి హద్దులు :
తూర్పు : దామర్ల శోభన్‌బాబు గారి భూమి, దక్షిణం : మాణెం సుబ్బారావుగారి భూమి, పడమర : పంట కాలువ హద్దు : ఉత్తరం : జొన్నాదుల చలపతిరావు గారి భూమి.
2. మంగళగిరి మండలం, ఆత్మకూరు గ్రామం తాలూకు సర్వే నెం. 65-2E2రు దాఖలా య.0.92 1/2 శెంట్లు సర్వే నెం.65-2C5రు దాఖలా య.0.02 శెంట్లు వెరశి య.0.94 1/2 శెంట్లు మాగాణి భూమికి హద్దులు.
తూర్పు : నేహా సేధియా గారి భూమి, దక్షిణం : తెనాలి రోడ్డు, పడమర : పూట్ల పెదసుబ్బారావు గారి భూమి హద్దు, ఉత్తరం : గోలి నాగేశ్వరరావు వగైరాల భూమి.
3. మంగళగిరి మండలం, ఆత్మకూరు గ్రామం తాలూకు సర్వే నెం.100/A రు దాఖలా య.0.43 శెంట్లు మాగాణి భూమికి హద్దులు.
తూర్పు : జాయింటు పంట కాలువ, దక్షిణం : మసీదు మహమ్మద్ యూసోబ్ సాహెబ్ గారి భూమి, పడమర : కాంతం సూరమ్మ గారి భూమి, ఉత్తరం : వల్లం కాటంరాజు గారి భూమి.

ఇట్లు
వూట్ల సత్యనారాయణ, ఎం.కాం., ఎల్ఎల్.బి.,
అడ్వకేట్,
డోర్ నెం.5-512, తెనాలిరోడ్డు, మంగళగిరి.

IN THE COURT OF THE I ADDL JUNIOR CIVIL JUDGE:TENALI
O.S.NO.390/2019

Between:
Pothana Lakshmi Tirupathamma ...Plaintiff
And
Chavali Valeswara Rao(died)& Others ...Defendants

NOTICE

To,
D2-Chavali Ratna Mala, W/o Late Valeswara Rao, aged about 58 years, House-Wife, R/o Sivalayam Veedhi, Chavali Village, Vemuru Mandal, Bapatla Dist.
D3-Mangalagiri Lavanya, W/o Srinivas, D/o Late Valeswara Rao, aged about 39 years, R/o Sivalayam Veedhi, Chavali Village, Vemuru Mandal, Bapatla Dist.
D4-Chavali Bhramma Dattu, S/o Late Valeswara Rao, aged about 36 years, R/o Sivalayam Veedhi, Chavali Village, Vemuru Mandal, Bapatla Dist.
D5-Chavali Manikanta, S/o Late Valeswara Rao, aged about 34 years, R/o Sivalayam Veedhi, Chavali Village, Vemuru Mandal, Bapatla Dist.

పై నంబరు గల దావాలో మీరు 2 to 5 Defendants అయివున్నారు. మీకు నోటీసు అందునిమిత్తం పలుమార్లు శ్రీ కోర్టువారి ద్వారా పంపినను అందుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు కొరకు ఆర్డరు దయచేయించినారు. కావున 2 to 5 ప్రతివాదులు అయిన మీకు ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. సదరు పై తెల్పిన దావా ది.19-01-2023 కు వాయిదా అయివున్నది. ఆ తేదిన మీరు ప్రత్యక్షముగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరయి మీ వాదనలను తెలియజేసుకొనవలసినది. లేని యెడల మీ పరోక్షమున తీర్మానము జరుపుబడునని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది.
వాయిదా తేది:19-01-2023
సమయం:ఉ.10-30గం॥కు

ఇట్లు
P.Ravindra Babu,
K.Srinivasa Rao,
Ch.Sarada,
Advocates, Tenali
Cell:9848356442.

ప్రకటన

నా క్లయింట్ మంగళగిరి వాస్తవ్యులు అయిన లేటు వూట్ల నాగేశ్వరరావు గారి కుమారుడు వూట్ల పెద సుబ్బారావు వయస్సు 53 సం॥లు, వారి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ తండ్రి గారైన వూట్ల నాగేశ్వరరావు గారు వారి జీవిత కాలములో వారి స్వార్జితముగా సంపాదించిన ఆస్తులను గురించి ది. 05-02-2020వ తేదీన మంగళగిరి సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో 3వ పుస్తకం, నెం.21 ఆఫ్ బుక్ 3/2020రుగా వీలునామా రిజిష్టరు చేసియున్నారు. సదరు వూట్ల నాగేశ్వరరావు గారు ది.28-03-2020న స్వర్గస్తులైనారు.సదరు వీలునామా ప్రకారం ఈ దిగువ షెడ్యూలు ఆస్తి నా క్లయింట్‌నకు సంక్రమించినది. మా క్లయింట్ పట్టాదారు పాస్‌పుస్తకం పొందుటకు శ్రీయుత మంగళగిరి తహశీల్దార్ గారికి దరఖాస్తు చేయడమైనది. దీనిపై ఏమైనా అభ్యంతరములు కాని ఆక్షేపణలు గాని వున్నయెడల ఈ ప్రకటన తేదీ నుండి వారం రోజులలోపు తహశీల్దార్ వారి కార్యాలయంలో తెలియపరచగలరు. అలా కాని యెడల నా క్లయింట్‌నకు యీ వీలునామా ద్వారా సంక్రమించిన స్థిరాస్తిలన్నింటికి సంపూర్ణ స్వాధీన హక్కులు కలిగియుండునని తెలియ జేయడమైనది.

షెడ్యూలు

1. మంగళగిరి మండలం, ఆత్మకూరు గ్రామం తాలూకు సర్వే నెం.102 రు దాఖలా య.0.83 1/2 శెంట్లు మాగాణి భూమికి హద్దులు :
తూర్పు :నల్లగొర్ల గంగాధరరావు వగైరాల భూమి, దక్షిణం వూట్ల చినసుబ్బారావు గారి భూమి హద్దు. పడమర : పంట కాలువ హద్దు ఉత్తరం : గుంటూరు సుబ్బయ్యగారి భూమి హద్దు.
2. మంగళగిరి మండలం, ఆత్మకూరు గ్రామం తాలూకు సర్వే నెం. 65-2E2రు దాఖలా య.0.94 1/2 శెంట్లు మాగాణి భూమికి హద్దులు.
తూర్పు : వూట్ల శివశంకరరావుగారి భూమి. దక్షిణం : తెనాలి రోడ్డు, పడమర సాక్షి పత్రిక వారి భూమి హద్దు, ఉత్తరం : చావలి వెంకట లక్ష్మి నరసింహమూర్తి వగైరాల భూమి.
3. మంగళగిరి మండలం, చినవడ్లపూడి గ్రామం తాలూకు సర్వే నెం.45 రు దాఖలా య.0.48 1/2 శెంట్లు మాగాణి భూమికి హద్దులు.
తూర్పు : సర్కారు పోరంబోకు భూమి హద్దు, దక్షిణం అన్నె శ్రీనివాస చక్రవర్తి గారి భూమి, పడమరం : వల్లభనేని శంకరం వగైరాల భూమి, ఉత్తరం అన్నే చంద్రశేఖరరావు గారి భూమి, తి.తూ :- మన్నే సుబ్బారావుగారి భూమి, తి.వు:- మన్నే సుబ్బారావు గారి భూమి.

ఇట్లు
వూట్ల సత్యనారాయణ, ఎం.కాం., ఎల్ఎల్.బి.,
అడ్వకేట్,
డోర్ నెం.5-512, తెనాలిరోడ్డు, మంగళగిరి.

NOTICE
IN THE COURT OF THE HON'BLE PRL.SENIOR CIVIL JUDGE::GUNTUR
I.A.No: 323 /2022 in O.S.No: 358/1995

Between:
P.Saraswathi ... Petitioner/Plaintiff
And
V.Ranganayakamma@ Satyavathi (Died) & Others ...Respondents/ Defendants
To,
R-3: Vepuri Seshagiri Rao, S/o.Janardhana Rao,
R-4: Vepuri Srinivasa Rao, S/o.Janardhana Rao,
R-5: Vepuri Siva Rama Krishna Prasad, S/o.Janardhana Rao,
R-7: Vepuri Aruna Jyothi, D/o.Janardhana Rao, All are R/o.Door No:8-8-113,3 rd line Nehru Nagar, Guntur.

పై నెంబరు దావాలోని I.A No:323/2022 పిటీషనును to set aside abatement order కోరకు దాఖలు చేయగా సదరు పిటీషనులో రెస్పాండెంట్స్ అయిన మీరు కోర్టు నోటీసులు తీసుకోనక కాలయాపన చేయుచున్నందున ఈ వార్త పత్రిక ద్వారా మీకు తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది: 23-01-2023 కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున ఉ.గం. 10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోనవలెను. లేనిచో శ్రీ కోర్టువారిచే మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది: 23-01-2023

P.S.Devid George,
పిటీషనర్/వాది తరపు అడ్వకేట్, గుంటూరు.

బహిరంగ ప్రకటన.

నా క్లయింట్ అయిన పల్నాడు జిల్లా రొంపిచర్ల మండలం విప్పర్లపల్లి గ్రామానికి చెందిన గాదె పాపిరెడ్డి కుమారుడు రామిరెడ్డి ఇచ్చిన సమాచారం మేరకు ఇందు తెలియజేయునది.

యిందలి షెడ్యూల్ దాఖలా ఆస్తులు పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణ పెద్ద చెరువులోని లక్కు వెంకటేశ్వర రెడ్డి కుమారుడు నరసింహారెడ్డి గారికి వారి అమ్మ గారైన లక్కు కొండమ్మ ది. 15-02-2012 న దఖలు దస్తావేజు నెం. 1916/2016 గా రిజిష్టరు దఖలు దస్తావేజు ద్వారా చెంద చేసిఉన్నది. సదరు దస్తావేజు ప్రకారము లక్కు నరసింహారెడ్డికి పూర్తి హక్కులు కలిగి ఉన్నవి. మరియు లక్కు కొండమ్మ గారి కుమార్తె అయిన ముద్దం ఆదిలక్ష్మి w/o వెంకటేశ్వర రెడ్డి కి ది.10-06-2021న దఖలు దస్తావేజు నెం. 11074/2021గా రిజిష్టరు దస్తావేజు ద్వారా చెందచేసి వున్నది. కావున ఆమెకు పూర్తి హక్కులు కలిగి ఉన్నది. కావున పైన తెలిపిన వారి వద్ద నుండి నా క్లైంట్ కొనుగోలు చేయుటకు నిర్ణయించుకున్నందు వలన సదరు షెడ్యూల్ ఆస్తిపై ఎవరికైనా ఎటువంటి ఆక్షేపణలు ఉన్నాయెడల 10 రోజులలోపు తెలియజేయగలరు.

1) షెడ్యూలు... (1) పల్నాడు జిల్లా నరసరావుపేట రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్ సబ్ రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్ రొంపిచర్ల మండలం పరగటిచర్ల గ్రామ పంచాయతీకి చెందిన మాచవరం గ్రామ డి.నెం 171/A2A యం. 1.00 భూమికి హద్దులు.
తూర్పు : బోదె కాలువ.
దక్షిణం : మాగులూరి వెంకటరెడ్డి.
పడమర: బోదె కాలువ.
ఉత్తరం : నా నిల్వ భూమి.
2) డిటో. డి.నెం 171/A2A యం. 2.11 సెంట్లలో 0.50 సెంట్లు ,డి.నెం 171/A2D లో య. 1.78లో యం 0.54 సెంట్లు వెరసి మొత్తము య.1.04 సెంట్లు భూమికి హద్దులు.
తూర్పు : బోదె కాలువ.
దక్షిణం : లక్కు నరసింహారెడ్డి.
పడమర: భద్రయ్య గారి భూమి
ఉత్తరం : కొంగర సామ్రాజ్యం.

ఇట్లు..
ముత్తవరపు శ్రీనివాసరావు,
న్యాయవాది
ఇంటి. నెం 10-5/3/1 అరండల్ పేట,
నరసరావుపేట - 522601.
సెల్ : 9603037801

అర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించి, సమస్యలు వింటున్న పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి

కన్నబిడ్డలే మోసం చేస్తున్నారు..!

వివిధ సమస్యలపై స్పందనకు వచ్చే అర్జీలు, ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అధికారులను పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి ఆదేశించారు. కలెక్టరేట్‌లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్పందన హాలు, జిల్లా ఎస్పీ కార్యాలయంలో సోమవారం వేర్వేరుగా నిర్వహించిన కార్యక్రమాల్లో వారు ప్రజల నుండి అర్జీలను స్వీకరించగా జిల్లాతోపాటు ఇతర ప్రాంతాల నుండి ప్రజలు భారీగా వచ్చి అర్జీలిచ్చారు. కలెక్టర్ స్పందనలో 131 ఫిర్యాదులు రాగా, ఆయా కార్యక్రమాల్లో జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, డిఆర్ఒ వినాయకం, అదనపు ఎస్పీ జి.బిందుమాధవ్, నరసరావుపేట, గురజాల, సత్తెనపల్లి, దిశ డీఎస్పీలు విజయభాస్కర్‌రావు, రవిచంద్ర, జయరాం ప్రసాద్, ఆదినారాయణ, దిశ సిఐ సుభాషిణి, ఎస్ఐలు, రెవెన్యూ, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఫిర్యాదుదారులకు పల్నాడు జిల్లా రెడ్‌క్రాస్ సొసైటి సహకారంతో భోజన ఏర్పాట్లు చేశారు.

ప్రజాశక్తి - నరసరావుపేట

ఆత్మహత్య కారకులను శిక్షించాలి

అప్పుల వేధింపులు తాళలేక తన భర్త ఆత్మహత్య చేసుకున్నాడని, ఇందుకు కారణమైన వారిని శిక్షించాలని పిడుగురాళ్ల పట్టణానికి చెందిన గౌరీరోజా ఫిర్యాదు చేశారు. తన భర్త బజాజ్ ఫైనాన్స్ కంపెనీలో రికవరీ సెక్షన్‌లో పని చేసేవాడని, కరోనా సమయంలో కుటుంబ పోషణ నిమిత్తం అప్పులు చేయగా వాటిని తీర్చాలని అప్పులిచ్చిన వారు వేధించారని చెప్పారు. వాటిని తట్టుకోలేని తన భర్త గతేడాది మార్చిలో సెల్ఫీ వీడియో తీసుకొని రాజుపాలెం మండలం కొండమోడు వద్ద ఆత్మహత్య చేసుకున్నాడని, సెల్ఫీ వీడియో ఆధారంగా కేసు నమోదు చేసిన రాజుపాలెం పోలీసులు విచారణలో మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని చెప్పారు.

అప్పు తీర్చకపోగా దాడి

అప్పు తీసుకున్న వ్యక్తి దాన్ని చెల్లించకపోగా అడిగినందుకు దుర్భాషలాడుతూ దాడి చేశారని నరసరావుపేట పట్టణంలోని సాయినగర్‌కు చెందిన ముక్కపాటి శివకుమారి ఫిర్యాదు చేశారు. తంగెళ్ల ఖాశీం అనే వ్యక్తి .. కుటుంబంలో ఒకరు అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్నారని, ఆదుకోవాలని బతిమాలాడని, 2 నెలల్లో తిరిగిస్తానంటూ రూ.లక్ష అప్పు తీసుకున్నాడని తెలిపారు. వాటిని తిరిగివ్వాలని కోరగా చెక్ ఇచ్చారని, దాన్ని మార్చుకోవడానికి వెళ్లగా ఖాతాలో డబ్బులు లేవని తేలిందని చెప్పారు. దీనిపై ఖాశీంపు ప్రశ్నించగా అతని భార్యతో ఫోన్ చేయించి ఇంటికి రామ్మన్నారని, తాను వెళ్లాక భార్యాభర్తలిద్దరూ తనను దుర్భాషలాడి దాడి చేశారని వాపోయారు.

ఆస్తిని అన్నయ్యే లాగేసుకున్నాడు

కొన్నాళ్లు తనకు ఆశ్రయం కల్పించిన అన్నయ్య తర్వాత తన పొలాన్నే కాజేశాడని కారంపూడి మండలం చినగార్లపాడుకు చెందిన పిల్లి చినసత్యనారాయణ ఫిర్యాదు చేశారు. తనకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు కాగా అందరికీ పెళ్లిళ్లు చేశానని, వారంతా వేర్వేరు చోట్ల స్థిరపడ్డంతో తాను, భార్య కలిసి ఉండేవారమని చెప్పారు. అయితే తన భార్య చనిపోవడంతో అన్నయ్య పెద సత్యనారాయణ తనకు ఆశ్రయం కల్పించాడని, అయితే తన 1.87 ఎకరాల భూమిని అన్నయ్య అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని, సచివాలయంలోని గ్రామ సర్వేయర్ కుమారి నుండి పిడుగురాళ్ల సబ్ రిజిస్ట్రార్ వరకు ఎంతోమంది లంచాలు తీసుకుని అన్నయ్యకు సహకరించారని వివరించారు.

డబ్బు తీసుకుని స్నేహితుడే మోసం

తన వద్ద రూ.10 లక్షల నగదు తీసుకున్న స్నేహితుడే ఇప్పుడు మొహం చాటేశాడని నరసరావుపేట పట్టణానికి చెందిన రెడ్డి శంకర్ ఫిర్యాదు చేశారు. తాను మెడికల్ షాపను నిర్వహిస్తుంటానని, తన షాపు పక్కనే దామర్ల సతీష్ పాత స్టీల్ వ్యాపారం చేస్తుంటాడని తెలిపారు. షేర్ మార్కెట్లో డబ్బు పెట్టి నష్టపోయానని సతీష్ చెప్పాడని, డబ్బు ఇస్తే తన వ్యాపారంలో పార్టనర్‌షిప్ ఇస్తానని చెప్పి విడతల వారీగా రూ.10 లక్షలు తీసుకుని మొహం చాటేశాడని, అతని తల్లిదండ్రులను అడుగుతుంటే సంబంధం లేదంటున్నారని వాపోయాడు. పోలీసులను సంప్రదించగా నగదు ఇచ్చినట్లు ఆధారాల్లేకుండా ఏమీ చేయలేం అంటున్నారని తెలిపాడు.

ఫోర్జరీ సంతకంతో బ్యాంక్ మేనేజర్ మోసం

తన సంతకాన్ని ఫోర్జరీ చేసిన చిలకలూరిపేట మండలం పసుమర్రు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ రూ.3 లక్షలు కాజేశాడని బాపట్ల జిల్లా పర్చూరు మండలం అడుసుమల్లికి చెందిన దొప్పలపూడి అంకమ్మచౌదరి ఫిర్యాదు చేశారు. 2019లో నగదును స్వాహా చేశారని, దీనిపై తాను ప్రశ్నించగా రుణ ఖాతాకు నగదును జమ చేసినట్లు చెప్పారని, అయితే అవెక్కడ జమ కాలేదని తెలిపారు. ఈ ఆధారాలన్నీ తీసుకుని తాను బ్యాంకుకు వెళ్లగా ఆ మేనేజర్ విశాఖపట్నానికి బదిలీ అయ్యారని అక్కడి అధికారులు చెప్పారని వివరించాడు.

అధికారుల మాట విని అప్పులపాలు

పశుసంవర్ధక శాఖ సూచనలతో సాగు చేసిన తన గడ్డిని ఆ శాఖ కొనుగోలు చేయకపోవడంతో తీవ్రంగా నష్టపోయానని, అప్పుల ఒత్తిడితో ఆత్మహత్యే శరణ్యంగా తన పరిస్థితి మారిందని యడ్లపాడు మండలం మైదవోలుకు చెందిన రైతు రాచుంటి శ్రీనివాసరావు వాపోయారు. సైలేజ్ గడ్డి తయారీకి రైతులు ముందుకొస్తే విత్తనాలను ఉచితంగా ఇస్తామని పశుసంవర్ధక శాఖాధికారులు చెప్పారని, దీంతో 2017తో నరసరావుపేట మండలంలోని రావిపాడు, నకరికల్లు మండలంలోని తురకపాలెం గ్రామాల్లో 35 ఎకరాల్లో సైలేజ్ గడ్డి కింద మొక్కజొన్నను సాగు చేశామని వివరించారు. తీరా ఆ గడ్డిని పశుసంవర్ధక శాఖ అధికారులు కొనుగోలు చేయలేదని, జియో ట్యాగించ్ చేసిన కారణంగా ఇతరులు కూడా కొనడం లేదని తెలిపారు. ఇప్పుడు అదంతా ఎండిపోయి తాను నష్టపోయానని, దీనిపై అధికారులతోపాటు ప్రస్తుత మంత్రి సీదిరి అప్పలరాజు వద్దకు వెళ్లినా ఫలితం లేదని వాపోయారు.

ఎస్సీ యువతిని పెళ్లి చేసుకున్నందుకు వివక్ష

కులాంతర వివాహం చేసుకున్న తనను సొంత సామాజిక తరగతికి చెందినవారే తనతోపాటు తన కుటుంబం పట్ల వివక్ష చూపుతున్నారని అచ్చంపేట మండలం చెరుకుంపాలేనికి చెందిన కత్తుల గోపికృష్ణరెడ్డి తన భార్యాబిడ్డలతో కలిసి వచ్చి ఫిర్యాదు చేశారు. తాను 2011లో తెలంగాణ ప్రాంతానికి పనుల కోసం వెళ్లానని, అక్కడే ఎస్సీ సామాజిక తరగతికి చెందిన నాగ సంధ్యను ప్రేమించి పెళ్లి చేసుకున్నానని, అప్పటి నుండి తమకు గ్రామంలో వివక్ష ఎదురవుతోందని, శుభకార్యాలకూ పిలవడం లేదని, తాము మానిసికంగా క్షోభకు గురవుతున్నామని తెలిపారు.

మా పొలంలోకే రానివ్వకుండా బెదిరింపులు

మా పొలంలోకి మమ్మల్నే రానీయకుండా బెదిరిస్తున్నారని నరసరావుపేట మండలం ఇక్కుర్రుకు చెందిన దొప్పలపూడి నాసరయ్య ఫిర్యాదు చేశారు. నూజెండ్ల మండలం భూమాయపాలెంలో తన తల్లి దొప్పలపూడి యలమందమ్మకు 2.50 ఎకరాల పొలం ఉందని, దాన్ని బొంగర్ల గురవయ్య పదేళ్లపాటు కౌలుకు తీసుకున్నారని, కౌలు గడువు ముగిసినా పొలాన్ని అప్పజెప్పడం లేదని, పైగా అందులోకి వెళ్తే చంపుతామంటూ బెదిరిస్తున్నారని వాపోయారు.

రాజకీయ కక్షతో పథకానికి అనర్హత

ఇబిసి నేస్తం పథకానికి తాము అర్హులమే అయినా టిడిపికి చెందిన వారమేనే కారణంతో అనర్హులుగా చేశారని శావల్యాపురం మండలం కొత్తలూరుకు చెందిన మహిళలు ఫిర్యాదు చేశారు. కనీసం తమను సంప్రదించలేదని, విచారణ కూడా చేయకుండా అనర్హులను చేశారని నల్లబోతుల వెంకటరమణమ్మ, దివ్యకోలు రమణమ్మ, దావులూరి సుబ్బాయమ్మ, ఉప్పుటూరి వెంకాయమ్మ వాపోయారు.

రిజిస్ట్రేషన్ చేయకుండా వేధింపులు

భవనాన్ని కొనుగోలు చేసిన తనకు ఆ భవనాన్ని రిజిస్ట్రేషన్ చేయకపోగా అట్రాసిటీ కేసు పేరుతో వేధిస్తున్నారని నరసరావుపేట పట్టణానికి చెందిన షేక్ వహీదా వాపోయారు. బరంపేటలోని షేక్ మౌలాలీ, బాజీబాబుకు చెందిన భవనాన్ని 2019లో రూ.86 లక్షలకు కొనుగోలు చేశామని, అగ్రిమెంట్ రోజున రూ.22.5 లక్షలు చెల్లించామని తెలిపారు. అయితే భవనాన్ని రిజిస్ట్రేషన్ చేయకుండా, అగ్రిమెంట్ డబ్బులు వెనక్కు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని, పైగా భవనంపై బ్యాంక్ లోన్ తీసుకున్నారని తెలిపారు. ఆ ఇంట్లో ఉంటున్నందుకు ఆ లోనును తననే కట్టాలంటున్నారని, కొందరు ఎస్సీ, ఎస్టీలను తనవద్దకు పంపించి ఇబ్బంది పెడుతున్నారని వాపోయారు.

కుమారుడే మోసం చేశాడు

తమ కుమారుడే తమను మోసం చేశాడని దుర్గి మండల కేంద్రానికి చెందిన వారణాసి లక్ష్మయ్య, నరసమ్మ దంపతులు వాపోయారు. తమకున్న నాలుగెకరాల్లో కొంత పొలాన్ని చిన్న కుమారుడు నాగేశ్వరరావు రూ.40 లక్షలకు అమ్ముకున్నాడని, దీనిపై పెద్దల సమక్షంలో రాజీ ఒప్పందం కుదరగా రూ.20 లక్షలు ఇవ్వడానికి అంగీకరించాడని తెలిపారు. అయితే ఆ డబ్బు ఇవ్వకుండా తల్లిదండ్రులైన తమతోపాటు ఇద్దరు అన్నదమ్ములనూ మోసం చేశాడని, మిగిలిన భూమినీ అమ్ముకోవాలని చూస్తున్నాడని తెలిపారు.

మగ సంతానం లేదని వేధింపులు

అదనపు కట్నం కోసంతోపాటు మగ సంతానం లేదనే కారణంతో భర్త, అత్తమామలు తనను వేధిస్తున్నారని వినుకొండకు చెందిన గర్నెపూడి జ్యోత్స్న వాపోయింది. బర్త రాజు, అత్తమామమలు ఆదిమ్మ, రాజశేఖర్ పదేపదే వేధిస్తున్నారని, భర్త మద్యం తాగివచ్చి రోజూ కొడుతుండడంతో అనారోగ్యం పాలయ్యానని తెలిసింది. వీటన్నింటినీ తట్టుకోలేక తాను తన ఇద్దరి పిల్లల్ని తీసుకుని కొండ్రముట్లలోని పుట్టింటికి వెళ్లి ఉంటున్నాని బోరుమంది.

కొడుకు దౌర్జన్యంపై ఫిర్యాదు

తాన పేరున ఉన్న పొలాన్ని ఇవ్వాలంటూ కుమారుడు ఇబ్బంది పెడుతున్నాడని శావల్యాపురం మండలం చినకంచర్లకు చెందిన దావులూరి వీరమ్మ ఫిర్యాదు చేశారు. తమకు 14 ఎకరాల పొలం ఉండగా తన భర్త చనిపోవడానికి ముందు 3.5 ఎకరాలు నా పేరుమీద, మిగతాది ఇద్దరు కుమారుల పేరుమీదా వీలునామా రాశారని, తాను చనిపోయాక మిగతా 3.5 ఎకరాలు కుమారులకు చెందుతుందని చెప్పారు. తాను ఒక్కదాన్నే వేరుగా ఉంటున్నాని, తన పేరుతో ఉన్న భూమిని చిన్న కుమారుడు సాగు చేస్తూ కౌలుకింద ధాన్యం బస్తాలను ఇచ్చాడని తెలిపారు. పెద్ద కుమారుడు రాంబాబు 30 ఏళ్లు అమెరికాలో ఉద్యోగం చేసి కొన్నేళ్ల కిందట వచ్చి వినుకొండలో స్థిరపడ్డాడని, ఇప్పుడు తన ఇంట్లో ఉన్న కౌలు వడ్లు, నగదు, బంగారాన్ని లాక్కెళ్లాడని, ప్రస్తుతం తనవద్ద ఏమీ లేదని, శావల్యాపురం పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని వేడుకున్నారు.

ప్రజాశక్తి
గుంటూరు 5
మంగళవారం 10 జనవరి 2023

అర్జీలను సత్వరమే పరిష్కరించాలి : జెసి

ప్రజాశక్తి-గుంటూరు : స్పందన కార్యక్రమంలో ప్రజల నుండి అందిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని, పరిష్కరించిన, అర్జీలు రీఓపెన్ కాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజ కుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్. శంకరన్ హాల్లో జరిగిన ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించే స్పందన కార్యక్రమంలో జెసి రాజకుమారి, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణశర్మ, డిప్యూటీ కలెక్టర్లు లలిత, భాస్కర నాయుడు, డిఆర్‌ఒ కె.చంద్రశేఖరరావు పాల్గొన్నారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన 149 మంది అర్జీదారులు స్పందనలో పలు సమస్యల పరిష్కారం కోరుతూ వినతులను అందజేశారు. కార్యక్రమంలో డీఆర్డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ హరిహరనాథ్, జిల్లా వ్యవసాయాధికారి ఎన్. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

స్పందనకు 149 అర్జీలు

అర్జీలు స్వీకరిస్తున్న జెసి, తదితరులు

పెన్సనర్ల సమస్యలపై వినతి..

పెన్షనర్ల సమస్యలపై ఆంధ్రప్రదేశ్ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం స్పందనలో అర్జీ అందచేశారు. ప్రతి నెలా 1వ తేదీన పెన్షన్ జమ చేయాలని, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్, గ్రాట్యుటీ, జిపిఎఫ్, ఎపిఎల్ఐ, తదితర బకాయిలు చెల్లించాలని, పిఆర్‌సి బకాయిలు తక్షణమే చెల్లించాలని, ఇహెచ్‌ఎస్ స్కీమ్ ద్వారా అన్ని నెట్‌వర్క్ హాస్పిటల్స్‌లో, అన్ని రకాల రోగాలకు నగదు రహిత చికిత్స అందించాలని కోరారు. కోవిడ్‌తో మృతి చెందిన ఉద్యోగుల కుటుంబాలకు కారుణ నియామకాల కింద ఉద్యోగాలు ఇవ్వాలని తదితర సమస్యలతో కూడిన వినతిపత్రం అందచేశారు. ఈ కర్యాక్రమంలో ఈ సందర్భంగా జెసి అన్ని హాస్పిటల్స్‌లో హెల్త్ కార్డులపై వైద్యం అందించాలని ఇహెచ్‌ఎస్ కోఆర్డినేటర్‌ను ఆదేశించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.నాగరాజు, ట్రెజరర్ కె.లూర్దు రెడ్డి, ఎ.సుబ్బారావు, నాగేశ్వరరావు, టి.శ్రీనివాసరావు, నాగేంద్రరావు, మస్తాన్ ఇతర సభ్యులు పాల్గొన్నారు.

అక్రమ మైనింగ్‌పై చర్యలు తీసుకోవాలి

చేబ్రోలు మండలం, శేకూరు, వీరనాయకునిపాలెం గ్రామాల మధ్య జరుగుతున్న అక్రమ మైనింగ్‌పై చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ అన్నారు. సోమవారం స్పందనలో నరేంద్ర, టిడిపి నాయకులు జెసికి అర్జీ అందచేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. మైనింగ్ జరుగుతున్న ప్రాంతాన్ని పరిశీలించి, అక్కడి నుండి కలెక్టర్‌కు ఫోన్ చేసినా ఎత్తలేదని, సమాచారం పంపినా స్పందించలేదని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే కిలారు రోశయ్య అండతోనే మైనింగ్ మాఫియా పొన్నూరులో రాజ్యమేలుతుందన్నారు. వీరనాయకునిపాలెం గ్రామాల వద్ద ఆరేడు ఎకరాలు పరిశీలిస్తే వంద అడుగుల మేర తవ్వారని, 7 లక్షల క్యూబిక్ మీటర్ల గ్రావెల్‌ను తరలించారన్నారు. అక్కడ వందల ఎకరాల్లో మైనింగ్ జరుగుతుందన్నారు. లారీలను పట్టుకొని సంబంధిత అధికారులకు ఫోన్ చేస్తే డ్రైవర్లను మీరే పట్టుకొని మాకు అప్పగించండని చెబుతున్నారన్నారు. ఇరిగేషన్, పంచాయతీ అధికారులు కనీసం ఆ ప్రాంతంలో పర్యటించలేదని, జిల్లాలో ప్రభుత్వ యంత్రాంగం ఉందా అనే అనుమానం కలుగుతుందన్నారు. అక్రమ మైనింగ్‌పై తెనాలి సబ్ కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి, విచారిస్తామని జెసి రాజకుమారి చెప్పినట్లు ధూళిపాళ్ల నరేంద్ర తెలియజేశారు.

నందివెలుగు రోడ్డు విస్తరణలో వివక్షత

నందివెలుగు రోడ్డు విస్తరణలో పరిహారం, భూసేకరణలో అధికారులు వివక్షత ప్రదర్శిస్తున్నారని బాధితులు సోమవారం స్పందనలో అర్జీ అందచేశారు. రోడ్డు విస్తరణలో ఎమ్మెల్యేకు అనుకూలంగా ఉన్న వారివి 80 అడుగులు, లేని వారి నివాసాలను 100 అడుగుల మేర భూసేకరణ చేస్తున్నారని తెలిపారు. వారి అనుకూలమైన వారికి దుకాణాలు కోల్పోతే నిర్వహణ కింద రూ.35వేలు ఇస్తున్నారన్నారు. ఎస్సీలు నివాసాలు కోల్పోతే నిబంధనల ప్రకారం చదరపు అడుగుకి రూ.1842లు చెల్లించాల్సి ఉండగా, కేవలం రూ.1342లు మాత్రమే ఇస్తున్నారని, దీనిపై ఎస్సీ కమిషన్‌ను అశ్రయించిన వారికి మాత్రం గోప్యంగా పూర్తి పరిహారం ఇస్తున్నారన్నారు. 2003 నుండి పన్నులు వేస్తున్న నివాసాలకు తరుగుదల లెక్కింపులో మాత్రం 1999 నుండి లెక్కిస్తున్నారని, దీంతో నివాసానికి రూ.50వేలు నష్టపోవాల్సి వస్తుందని వివరించారు. స్థానిక మున్సిపల్ స్కూల్ నుండి 33 గజాలు తీసుకుంటే సరిపోయేదానికి రోడ్డు మ్యాప్‌ను మార్చి దళితులకు సంబంధించి దాదాపు 177 గజాల భూమిని లాక్కున్నారన్నారు. అదేమని అడిగితే పోలీసులను రప్పించి బెదిరిస్తున్నారని వాపోయారు. ఎస్సీలకు జరుగుతున్న వివక్షతపై అట్రాసిటీ కేసు నమోదుకు ఎస్సీ కమిషన్‌కు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. అధికారులు స్పందించి 2013 ఆర్‌ఆర్ యాక్ట్ ప్రకారం బాధితులకు పరిహారం చెల్లించాలని, అక్రమాలకు పాల్పడ్డ అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. అర్జీ ఇచ్చిన వారిలో కె.ఉదయ్, దయానంద్, మార్తమ్మ, శివాజీ తదితరులున్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న కమిషనర్

జిఎంసి స్పందనకు 60 అర్జీలు

ప్రజాశక్తి-గుంటూరు : గుంటూరు నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో నగర కమిషనర్ కీర్తి చేకూరి సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించి, ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. స్పందన లో పట్టణ ప్రణాళిక విభాగం 14, ఇంజినీరి ంగ్ విభాగం 18, ప్రజారోగ్య విభాగం 8, రెవెన్యూ విభాగం 14, ఉపా సెల్ 2, పరిపాలన విభాగం 3, అకౌంట్స్ విభాగంకి సంబంధించి 1 ఫిర్యాదు, మొత్తం 60 ఫిర్యా దులు అందాయి. ఆయా అర్జీలను సంబంధి త విభా గాల అధికారులు సకాలంలో పరి ష్కరించాలని నగర కమిషనర్ ఆదేశించారు. తొలుత కమిషనర్ సచివాలయ కార్యదర్శులతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. సచివాల యాల ద్వారా అందిస్తున్న సేవలు, కార్యద ర్శుల పనితీరు, అర్జీల పరిష్కారం తదితర అంశాలపై సమీక్షించి, తగు ఆదేశాలు ఇచ్చారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ పి.రోజా, డిప్యూటీ కమిషనర్ బి.శ్రీనివాస రావు, సిటీ ప్లానర్ మూర్తి, సి.ఎం.ఓ.హెచ్. డాక్టర్ విజయలక్ష్మీ, ఎంహెచ్‌ఓ. డాక్టర్ భాను ప్రకాష్ పాల్గొన్నారు.

శ్మశాన స్థల వివాదాన్ని పరిష్కరించాలి

ప్రజాశక్తి- తెనాలి

సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

పట్టణంలోని మల్లెపాడు ప్రాంతంలో సమాధుల తోటకు కేటాయించిన స్థల వివాదాన్ని పరిష్కరించాలని దళిత సంఘాల నాయకులు సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందనలో సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మకు సమస్యలపై వినతి పత్రం సమర్పించారు . ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పట్టణంలోని చెంచుపేట, మారీసుపేట, డొంక రోడ్డు, సుల్తానాబాద్, సుందరయ్య నగర్, అమరావతి ప్లాట్స్ ప్రాంతాలలో క్రిస్టియన్ సమాధులకు స్థలాలు లేక ఇబ్బంది పడుతున్నారన్నారు. అయితే గత ప్రభుత్వంలో అప్పటి ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్రప్రసాద్ మల్లెపాడు ప్రాంతంలో క్రైస్తవుల సమాధులకు ఎకరం భూమిని కేటాయించారని చెప్పారు. అక్కడ దారి సమస్య ఎదురు కావడంతో ఆ భూమి నిరుపయోగంగా ఉందన్నారు. దారి సమస్యను పరిష్కరించి సమాధుల తోటకు కేటాయించిన స్థలాన్ని దళితులకు అప్పగించాలని, అలాగే సమాధుల తోటలకు స్థలాలు లేక ఇబ్బంది పడుతున్న ప్రాంతాలను పరిశీలించి స్థలాలను కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాదిగ దండోరా ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షుడు ఎడ్లపల్లి అనిల్ కుమార్, దళిత సంక్షేమ పార్టీ వ్యవస్థాపకులు కంచర్ల రాజశేఖర్, రాష్ట్ర అధ్యక్షులు తమనం భూషణం, పాస్టర్ సాల్మన్ రాజు పాల్గొన్నారు.

మాస్టర్ మైండ్స్ డైరెక్టర్‌కు యడ్యూ లీడర్ అవార్డు

ప్రజాశక్తి-గుంటూరు

ప్రముఖ బ్రెయిన్ ఫీడ్ మ్యాగజైన్ పదవ జాతీయ కాన్ఫరెన్స్ సందర్భంగా మాస్టర్ మైండ్స్ విద్యా సంస్థ అడ్మిన్ అడ్వైజర్, డైరెక్టర్ మట్టుపల్లి మోహన్‌కు ప్రతిష్టాత్మక యడ్యూ లీడర్ అవార్డుతో సత్కరించారు. బ్రెయిన్ ఫీడ్ మ్యాగజైన్ పదవ జాతీయ కాన్ఫరెన్స్ సందర్భంగా ఈనెల 4, 5 తేదీల్లో హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మోహన్‌కు ఈ అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మాస్టర్ మైండ్స్ విద్యా సంస్థల్ని నెలకొల్పి, గత 20ఏళ్లుగా ఎంఇసి, సిఎ, సిఎంఎ కోర్సులను భోదిస్తూ, ఆయా కోర్సులలో తారాస్థాయి విజయాలను సాధిస్తూ దేశంలోనే అతిపెద్ద కామర్స్ విద్యాసంస్థగా నిలిపినందులకు గాను మోహన్‌కు ఈ అవార్డు అందచేశారు. ఈ సందర్భంగా మాస్టర్ మైండ్స్ టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ అభినందన కార్యక్రమాన్ని నిర్వహించి, మోహన్‌ను ఘనంగా సత్కరించారు.

స్టాఫ్ నర్సుల పోస్టుల భర్తీలో వెయిటేజి ఇవ్వాలి

ప్రజాశక్తి-గుంటూరు

ఈఎస్ఐ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న నర్సులకు ఎపి హెల్త్, మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్, కాంట్రాక్ట్ పద్ధతిలో భర్తీ చేస్తున్న స్టాఫ్ నర్సు పోస్టుల్లో వెయిటేజి ఇచ్చి ఉద్యోగాలు కల్పించాలని స్పందనలో అర్జీ అందచేశారు.తాము 2010 నుండి 2021 వరకూ ఈఎస్ఐ హాస్పిటల్స్‌లో పనిచేశామని, గత డిసెంబర్‌లో మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్‌మెంట్ జారీ చేసిన స్టాఫ్ నర్సుల ఉద్యోగాలకు దరఖాస్తు చేశామని తెలిపారు. అయితే ఈనెల 6న విడుదల చేసిన ఫైనల్ మెరిట్ లిస్టులో తమకు మెయిటేజి మార్కులు కలపలేదన్నారు. గతంలో 2020లో ఇచ్చిన నోటిఫికేషన్‌లో తూర్పుగోదావరి తప్ప అన్ని జిల్లాల్లో ఈఎస్ఐ వారికి ఉద్యోగాలు ఇచ్చారన్నారు. గ్రామ సచివాలయాల్లో ఎంపిహెచ్ఎ పోస్టులకు కూడా ఈఎస్ఐ హాస్పిటల్స్‌లో పనిచేసిన వారికి సర్వీసు వెయిటేజి పరిగణనలోకి తీసుకోమని 02/2019 నోటిఫికేషన్‌లో ఉందన్నారు. అలాగే 2021లో కాకినాడ డిఎంఅండ్ హెచ్ఒ ఎన్‌యుహెచ్‌ఎంలో, 2022లో డిఎంఇ పోస్టుల్లో తమ సర్వీసును పరిగణనలోకి తీసుకొని వెయిటేజి కల్పించి, కొంత మందికి ఉద్యోగాలు ఇచ్చారన్నారు. కావున ప్రస్తుత నోటిఫికేషన్‌లో తమ సర్వీసును పరిగణిలోకి తీసుకొని, వెయిటేజి ఇచ్చి ఉద్యోగాలు కల్పించాలని కోరారు.

ప్రజాసంఘాల ఆధ్వర్యంలో

క్రికెట్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-తాడేపల్లి

పట్టణంలోని సుందరయ్యనగర్‌లో ఐద్వా, ప్రజానాట్యమండలి, డివైఎఫ్ఐ, సిఐటియు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సోమవారం క్రికెట్ పోటీలు ప్రారంభమయ్యాయి. విజయవాడ క్లబ్ సమీపంలో కృష్ణానది ఒడ్డున జరుగుతున్న ఈ పోటీల్లో ఏడు టీమ్‌లు తలపడనున్నాయి. క్రికెట్ పోటీలకు పెద్దఎత్తున యువతీ యువకులు ఆ ప్రాంతానికి చేరుకోవడంతో సందడి నెలకొంది. క్రికెట్ పోటీలకు ఆర్గనైజర్‌లుగా బి.లక్ష్మారెడ్డి, శివ వ్యవహరిస్తున్నారు.

పాలపర్రులో 14న సంక్రాంతి ఆటలు పోటీలు

ప్రజాశక్తి - పెదనందిపాడు రూరల్ : డివైఎఫ్ఐ, ఐద్వా , ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యములో 14.న ఉదయం పాలపర్రులో బాలబాలికలకు సంక్రాంతి ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు డివైఎఫ్ఐ డివిజన్ పూర్వ కార్యదర్శి పెదనందిపాడు మండల సిపిఎం కార్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు తెలిపారు. గత 40 సంవత్సరాలుగా పాలపర్రులో సంక్రాంతి ఆటలపోటీలు నిర్వహిస్తున్నామని, పోటీలలో అధిక సంఖ్యలో బాలబాలికలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

పురస్కారాన్ని అందుకుంటున్న ఆళ్ళ నాగేశ్వరరావు

ఆళ్ల కు జాతీయ విశిష్ట సేవా పురస్కారం

ప్రజాశక్తి- తెనాలి :పట్టణానికి చెందిన ప్రముఖ రచయిత ఆళ్ళ నాగేశ్వరరావు తెలుగు తేజం జాతీయ విశిష్ట సేవా పురస్కారాన్ని అందుకున్నారు. తెలంగాణా రాష్ట్రం, నల్గొండ జిల్లా లోని చిట్యాల రాజారాజేశ్వరి ఫంక్షన్ హాల్ లో ఆదివారం రాత్రి పుడమి సాహితీ వేదిక వారి నాలుగవ వార్షికోత్సవ సంబరాలు జరిగాయి. దానిలో భాగంగా సాహితీ రంగంలో తెనాలికి చెందిన కవి, రచయిత ఆళ్ల నాగేశ్వరరావుకు తెలుగుతేజం జాతీయ విశిష్ట సేవా సాహితీ పురస్కారాన్ని సంస్థ జాతీయ అధ్యక్షులు డాక్టర్ చిలుముల బాల్రెడ్డి చేతుల మీదుగా పురస్కార ప్రదానం చేశారు. ఈ సభకు ముఖ్య అతిధులుగా రాజారావు, వెంకట రాజగోపాలకృష్ణ, సుబ్బారావు బహుదూర్, డాక్టర్ కావురి శ్రీనివాసశర్మ, కంచర్ల శ్రీనివాసరావు, గిడుగు వెంకట నాగేశ్వరరావు, ఏనుగు శివరామ ప్రసాద్, మున్నెల్లి శివశంకరయ్య పాల్గొన్నట్లు నాగేశ్వరరావు సోమవారం తెలిపారు.

జీవో1ను రద్దు చేయండి

ప్రతులను దహనం చేసిన సిఐటియు

ప్రజాశక్తి-అమరావతి

ప్రజాహక్కులను అణచివేసే జీవో నంబర్ 1ను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని నిసిఐటియు అమరావతి మండల కార్యదర్శి బి.సూరిబాబు డిమాండ్ చేశారు. సోమవారం అమరావతిలో ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ రోడ్డు షోలో, కందుకూరు ,గుంటూరులో జరిగిన ఘటనలను అవ కాశంగా తీసుకొని ప్రతిపక్ష పార్టీలను రోడ్డు షోలు ర్యాలీలు ధర్నాలు చేయకూడదంటూ బ్రిటిష్ కాలం నాటి జీవోను తీసుకురావడం దుర్మార్గమని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో కార్మికులు, కర్షకులు, ఉపాధ్యాయ, కార్మి కులు, ఉద్యోగ కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మి కులు, పౌరుల సమస్యలు ప్రభుత్వం పరి ష్కారం చేయనప్పుడు ప్రజలు రోడ్లపైకి వచ్చి ప్రభుత్వానికి వాళ్ల బాధలు తెలియపరుస్తారని అన్నారు. ప్రజలకు స్వేచ్ఛ, వాక్ స్వాతంత్ర్యాన్ని హరించి వేయడానికి ఈ జీవో అని మండి పడ్డారు. నియంత ప్రభుత్వంగా భావించాల్సిన పరిస్థితి వచ్చిందని అన్నారు.ఈ జీవోను ప్రభుత్వం వెనక్కి తీసుకోకపోతే పౌర హక్కుల ,ఉద్యోగ, కార్మిక సంఘాలు పెద్ద ఎత్తున పోరాటాలకు దిగుతారని అన్నారు. స్థానిక పాత లారీ ఆఫీస్ వద్ద జీవో ప్రతులను కార్మి కులు దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో సుబ్బారావు,కరీముల్లా, పాములు,నాగుల్ మీరా,బాబు, ఎం తదితరులు పాల్గొన్నారు.

అమరావతిలో జీవో 1 ప్రతులను దహనం చేస్తున్న సిఐటియు నాయకులు

ప్రజాస్వామ్యాన్ని హరించే జీవో

ప్రజాశక్తి-పెదకూరపాడు

జీవో 1ను రద్దు చేయాలని పెదకూరపాడు మండల తెలుగు మహిళ నేతలు డిమాండ్ చేశారు. మండలంలోని కంభంపాడులో సోమవారం మాటా మంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని హరించే జీవో నెంబర్ ఒకటి రద్దు చేయాలన్నారు. బ్రిటిష్ కాలం నాటి చట్టాలను మరల అమలుపరచడం అంటే భారత రాజ్యాంగాన్ని ఉల్లంఘంచడమే నని విమర్శించారు.

లబ్ధిదారుడికి నూతన వాహనం తాళాలు అందజేస్తున్న కలెక్టర్ శివశంకర్. చిత్రంలో జెసి శ్యాం ప్రసాద్ తదితరులు

'బడుగు వికాసం'తోనిరుద్యోగులకు చేయూత

జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

జగనన్న బడుగు వికాసం పథకం ద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు ప్రభుత్వం చేయూతనిచ్చి ఉపాధి చేకూరుస్తుందని, ఈ అవకాశాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి కోరారు. బడుగు వికాసం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు మంజూరైన వాహనాలను సోమవారం ఆయన ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి నెలా 14వ తేదీన ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతి కోసం నిర్వహిస్తున్న నవోదయం కార్యక్రమం ద్వారా నరసరావుపేట ఐలాబజార్‌కు చెందిన రాజేష్ ఖన్నా హోండా అమేజ్, బొలెరో నియో వాహనాలకు బడుగు వికాసం పథకం ద్వారా దరఖాస్తు చేసుకోగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ.21.8 లక్షల రుణం మంజూరు చేయగా ఆ వాహనాలను లబ్ధిదారులు కొనుగోలు చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎ.శ్యాం ప్రసాద్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి-రెంటచింతల

పల్నాడు జిల్లాలోని 11 రెసిడెన్షియల్ పాఠశాలలో ఖాళీగా ఉన్న వివిధ సబ్జెక్టులకు సంబంధించి ఉపాధ్యాయుల నియామకం కోసం ఇంటర్వ్యూలను పారదర్శకంగా నిర్వహించినట్లు జిల్లా గిరిజన సంక్షేమ అధికారి తోలేటి వరలక్ష్మి తెలిపారు. మండల కేం ద్రం రెంటచింతలలోని గిరిజన సంక్షేమ పాఠశాలలో సోమవారం నిర్వహించిన ఇం టర్వ్యూకు హాజరైన అభ్యర్థుల మార్క్ లిస్ట్ ను పరిశీలించారు. తొలుత డెమో నిర్వహించి ఇంటర్వ్యూ నిర్వహించారు. అవుట్ సోర్సింగ్ పద్ధతిలో 15 పోస్టులకు గాను 60 మంది దరఖాస్తు చేసుకోగా 45 మందికి అర్హత లభించింది.

ఎఎంసి చైర్మన్‌గా ఈదా సాంబిరెడ్డి

ప్రజాశక్తి-పెదకూరపాడు

క్రోసూరు వ్యవసాయమార్కెట్ యార్డ్ చైర్మన్ గా పెద కూరపాడు మండలం చెందిన తాళ్లూరు గ్రామానికి చెందిన వైసిపి పార్టీ సీనియర్ నాయకులు ఈదా సాంబిరెడ్డిని సోమవారం నియమించారు. పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు తో కలిసి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని సాంబిరెడ్డి కలి శారు. ఎఎంసి చైర్మన్‌గా సాంబిరెడ్డి ని నియమించిన సంద ర్భంగా మండలంలోని పలువురు వైసిపి నాయకులు కార్య కర్తలు ఆయనను అభినందించారు.

జగన్ పాలనలో ప్రజలకు అన్యాయం: టిడిపి

ప్రజాశక్తి - చిలకలూరిపేట

కొత్తపాలెంలో సోమవారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా టిడిపి ఉపాధ్యక్షుడు, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లా రావు అన్నారు. జగన్ రెడ్డి పాలనలో మహిళలు, పేద వర్గాలు, బీసీ .ఎస్సీ, ఎస్టీ, ముస్లిం మైనారిటీ వర్గాలకు, ప్రత్యేకంగా యువతకు ఎంతో అన్యాయం జరిగిందని అన్నారు. టిడిపి నాడు రూపొం దిం చిన ప్రణాళికల నేటి ప్రభుత్వం అమలు చేయకపోగా కొండ వీటి కోట అభివృద్ధిని అటకెక్కించిందని విమర్శించారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు కలిస్తేనే అధికార పార్టీ నాయ కులకు తడిసి పోతున్నాయని ఘాటు వ్యాఖ్యలు చేశారు. చీకటి జీవో ను తీసుకువచ్చి నారా లోకేష్ పాదయాత్రను కూడా అడ్డుకోవాలని కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు.

వైసిపిని గద్దె దించడమే ఎన్టీఆర్‌కు నివాళి : టిడిపి

ప్రజాశక్తి - వినుకొండ

రాష్ట్రంలో పేదరికన్ని పెంచుతూ, తెలుగు జాతిని విధ్వంసం చేస్తూ, అరాచక పాలన సాగిస్తున్న వైసిపిని గద్దె దించినప్పుడే ఎన్టీఆర్‌కు నిజమైన నివాళి అని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. నందమూరి తారక రామారావు 40 ఏళ్ల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన విషయాన్ని గుర్తుచేశారు.ఈ సందర్భంగా సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎన్టీఆర్ ఆశయాలను మరింత ముందుకు తీసుకెళ్తున్న చంద్రబాబు నాయుడు ద్వారానే పేదరికం లేని సమాజం, తెలుగుజాతి పునర్వైభవం సాధ్యమని అన్నారు.

అంగలూరులో ఈనాం భూముల సర్వే ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

'భూ సర్వే తో రైతుల కల సాకారం'

ప్రజాశక్తి-ఈపూరు

భూ సర్వే తో అంగలూరు గ్రామ రైతుల కల సాకారం అవుతుందని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు.మండలంలోని అంగలూరులో చేపట్టిన ఈనాం భూముల సర్వేను సోమవారం ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో 17,250 ఎకరాల అగ్రహారం భూ రైతులు భూ హక్కుల కోసం ఎంతో కాలంగా ఎదురు చూస్తున్నారని వారి సమస్యను శాసనసభలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దష్టికి పలుమార్లు తీసుకెళ్లామని సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు.అంగలూరులో 1260 ఎకరాల అగ్రహారం భూములు ఉన్నాయన్నారు. రైతులు సర్వే అధికారులకు సహకరించాలన్నారు. ప్రజాప్రతినిధిగా స్థానిక ప్రజల అవసరాలు తీర్చడమే లక్ష్యంగా పనిచేస్తున్నానని అన్నారు. కార్యక్రమంలో తాసిల్దార్ సిహెచ్ విజయ జ్యోతి కుమారి, ఎంపీడీవో ఏ ఉషా కిరణ్, జడ్పిటిసి తుర్లపాడు చౌడయ్య, మండల సర్వేయర్ పి చండీరాణి, వైసిపి నాయకులు శాఖమూరి బుచ్చయ్య,కట్టా వలరాజు పాల్గొన్నారు.

సబ్ ప్లాన్ నిధులతోనైనా తాగునీరు ఇవ్వాలని ధర్నా

ప్రజాశక్తి - వినుకొండ

బొల్లాపల్లి మండలం లోని కంద్రిక, గుట్లపల్లి, గంగుపల్లి, గంగుపల్లి తండా గ్రామాల ప్రజలకు మంచినీరు ఇచ్చి వారి ఆరోగ్యాలను కాపాడాలని సిపిఐ వినుకొండ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గిరిజన తండాలకు శుద్ధమైన నీరు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లాలో వెనుకబడిన ప్రాంతమైన బల్లాపల్లి మండల ప్రజలు కేవలం బోర్లపై ఆధారపడి జీవిస్తుంటారని, ఉగర్భ జలాలు అడుగంటి 800 అడుగుల లోతులో బోరు నీరు

సేవిస్తూ ఫ్లోరింగ్ బారిన పడుతున్నారని అన్నారు. ఆయ గ్రామాలలో సుమారు 5000 మంది నివసిస్తున్నారని, గుట్లపల్లి, కంద్రిక ,గంగుపల్లి తండాలు ఎస్ సి, ఎస్ టి రిజర్వుడ్ గ్రామాలైనందున ఎస్సీ, ఎస్టీ నిధులను వినియోగించి యుద్ధప్రాతి పదికన మంచినీరు అందించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ ధర్నా సిపిఐ బొల్లాపల్లి మండల కార్యదర్శి పిన్ని బోయిన వెంకటేశ్వర్లు, వందనం, అప్ప రాజు పవన్ కుమార్, యోహాను, కొప్పరపు మల్లికార్జున, నాగేశ్వరరావు, దావీదు, అబ్రహాము, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

జనసేన ఆధ్వర్యంలో అన్నదానం

ప్రజాశక్తి - నూజెండ్ల

మండల కేంద్రమైన నూజండ్లలోని శ్రీ రామ యోగయ్య స్వామి తిరునాళ్ల సందర్భంగా జనసైనికుల ఆధ్వర్యంలో సోమవారం అన్నదాన కార్యక్రమం జరిగింది. కార్యక్రమం లో గుంటూరు జిల్లా లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి నక్కా రమణారావు, వినుకొండ నియోజకవర్గ జనసేన పార్టీ నాయ కులు కొంజెటి నాగశ్రీను రాయల్, తదితరులు పాల్గొన్నారు.

కేక్ ను కట్ చేస్తున్న మంత్రి అంబటి రాంబాబు

ప్రతి ఇల్లూ సంక్షేమంతో

మంత్రి అంబటి అంబటి రాంబాబు

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్

వై.ఎస్.జగన్మోహనరెడ్డి ప్రారంభించిన ప్రజా సంకల్ప యాత్ర నేటికీ నాలుగేళ్లు పూర్తి అయిన సందర్భాన్ని పురస్కరించుకుని స్థానిక పార్టీ కార్యాలయంలో రాష్ట్ర మంత్రి అంబటి రాంబాబు సోమవారం కేక్‌ను కట్ చేశారు. మంత్రి మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా జగన్ ప్రజా సంకల్పయాత్ర నిర్వహించారన్నారు. ఈ యాత్రలో ప్రజల కష్టాలు, అవసరాలు తెలుసుకున్నారని, వాటి పరిష్కారంలో భాగంగానే ముఖ్యమంత్రి జగన్ నవరత్నాల పథకాల రూపకల్పన జరిగిందని గుర్తుచేశారు. రాష్ట్రంలోని ప్రతి ఇల్లు సంక్షేమంతో విరజిల్లాలనే సంకల్పం నూటికి నూరుశాతం పూర్తయిందన్నారు.

ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు

ప్రజాశక్తి-సత్తెనపల్లి

రాజకీయాల కతీతంగా, సాంప్రదాయాలను ప్రోత్సహించేందుకే నియోజవర్గ స్థాయి వైఎస్సార్ గ్రామీణ ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. పట్టణంలో సోమవారం మండల స్థాయి ముగ్గుల పోటీల విజేతలకు బహుమతుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ ఈ ఏడాది నియోజక వ్యాప్తంగా జరుగుతున్న పోటీల్లో పదివేల మందికి పైగా పాల్గొనే అవకాశం ఉందని వివరించారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్క మహిళకు పార్టీ నుంచి బహుమతి అం దిస్తున్నట్లు చెప్పారు. ప్రతి ఏడాది నియోజకవర్గస్థాయి విజేతల్లో ఇద్దరిని లక్షాధికారులను చేస్తున్నామని వివరించారు. ఉమాదేవికి ప్రథమ బహుమతి (రూ. 25 వేలు), నాగజ్యోతికి ద్వితీయ బహుమతి (రూ. 15 వేలు), గీతా దేవికి తృతీయ బహుమతి (రూ.10 వేలు), వనజ కుమారికి నాలుగవ బహుమతి (రూ.5 వేలు) కింద చెక్కులను, ప్రత్యేక బహుమతిని ప్రసన్నలక్ష్మికి అందించారు.

అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం

ప్రజాశక్తి-అమరావతి

ప్రజారంజక పాలన సాగి స్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను, ప్రభుత్వాన్ని మరల అధికారంలోకి తీసుకురావటానికి పార్టీ నాయకులు, కార్య కర్తలు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. జగన్ ప్రజా సంకల్ప యాత్రకు నాలుగు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా స్థానిక రాజీవ్ కాలనీ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి అనంతరం కేక్ కట్ చేశారు.

పెదనందిపాడులో తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రం ఏర్పాటు

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి - పెదనందిపాడు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను నిరసించాలని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు పిలుపిచ్చారు. సోమవారం పెదనందిపాడులో తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రం స్థలంలో 'ప్రభుత్వ విధానాలు- ప్రజలపై ప్రభావం' అంశంపై సదస్సును సిపిఎం మండల కార్యదర్శి డి రమేష్‌బాబు అధ్యక్షతన నిర్వహించారు. సదస్సులో లక్ష్మణరావు మాట్లాడుతు కేంద్ర బిజెపి ప్రభుత్వ పాలనలో రాజ్యాంగ వ్యవస్థ మీద దాడి జరుగుతుందని, రైతులకు వ్యతిరేకంగా మూడు వ్యవసాయ చట్టాలను తీసుకువచ్చి తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని, నోట్ల రద్దు, జిఎస్టి భారాల ద్వారా ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం చేశారని తెలిపారు. ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేస్తూ ప్రైవేటీకరణ కార్పొరేటీకరణకు మార్గాలు తెరిచి ప్రభుత్వ ఆస్తులను కార్పోరేట్లకు కారు చౌకగా కట్టబెడుతున్నారన్నారు. ఈ విధానాలపై ప్రజల్లో పెద్ద ఎత్తున చర్చ జరగాలని తలిపారు. సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు మాట్లాడుతూ పెదనందిపాడు ప్రాంతం జాతీయ ఉద్యమ కాలం నుండి అనేక ఉద్యమాలకు కేంద్రంగా ఉందని, వామపక్ష ఉద్యమాలకు, ప్రజా పోరాటాలకు, కేంద్ర బిందువుగా ఈ ప్రాంతం ఉండడం గర్వ కారణం అన్నారు. ఈ పోరాటాలకు కేంద్రంగా తేళ్ళ నారాయణ విజ్ఞాన కేంద్ర నిర్మాణానికి పూనుకున్నామని తెలిపారు. వామపక్షవాదులు, రైతులు, ప్రజలందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా స్థానికంగా గుంటూరు ఛానల్ ను పొడిగించే ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని, వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించే ప్రక్రియను వెంటనే ఆపాలన్నారు, గృహ వినియోగదారులకు కూడా స్మార్ట్ మీటర్లు బిగిస్తామని నేడు ప్రభుత్వం చెబుతుందని, కేంద్ర ప్రభుత్వ విద్యుత్ సంస్కరణలో భాగంగా ఈ మీటర్లు బిగిస్తున్నారని ప్రజలు గుర్తించాలని కోరారు కార్యక్రమంలో తొలుత సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు జంపని రామారావు జండా ఆవిష్కరణ చేసి సదస్సును ప్రారంభం చేశారు, సదస్సులో సిపిఎం జిల్లా నాయకులు కాకుమాను నాగేశ్వరరావు, కాపు శ్రీనివాస్, బి లక్ష్మణరావు, పోపూరి సుబ్బారావు, బండి శంకరయ్య, నల్లమడ రైతు సంఘం నాయకులు కుర్రా హరిబాబు, నరిశెట్టి ఆచారి తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు చుక్కా యానాదులు, దేవరకొండ శ్రీను, కొత్త వెంకటశివరావు, కాపు వెంకటసుబ్బారావు, పి సలీం, మద్దూరి రమణ, కే బాబు, ఏ యశ్వంత్, డి భువనేశ్వరి, జ్యోతి కుమారి, మర్రి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జీతాల చెల్లింపులో జాప్యం లేదు

జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

జిజిహెచ్‌లో కరోనా మూడో వేవ్‌లో కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సులుగా పని చేసిన వారాందరికి జీతాలు చెల్లించామని జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి తెలిపారు. ఈ చెల్లింపుల్లో ఎలాంటి అక్రమాలు జరగలేదని సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేవలం కరుణ అనే స్టాఫ్ నర్సు గుర్తింపు నెంబర్ (సీ ఎఫ్ ఎం ఎస్) టైపింగ్‌లో పొరపాటు పడటం వల్ల వేరే ఎక్కౌంట్‌లోకి ఆమె జీతం జమ అయిందన్నారు. ఈ విషయాన్నీ గమనించి ఆసుపత్రి పాలన సిబ్బంది వెంటనే ఆ అకౌంట్‌కు సంబంధించి బ్యాంకు మేనేజర్ కు ఫిర్యాదు చేశారని, దాంతో ఆ ఖాతాదారుని అకౌంట్ లో నుంచి కొంత నగదును కరుణ అకౌంట్ లోకి జమ చేయించారని తెలిపారు. మిగతా నగదును కూడా ఇస్తానని ఖాతాదారుడు చెప్పారని ఈ విషయాన్నీ కరుణ దృష్టికి తీసుకు వెళ్లామని తెలిపారు. జీతాల్లో మాయజాలం చేశారని చెప్పడం అవాస్తవమన్నారు. ఆమె ప్రస్తుతం జిజిహెచ్ లో పని చేయడం లేదన్నారు.

కుశాల్ ఫ్యాషన్ జువెలరీ ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

భారతదేశపు అత్యుత్తమ ఫ్యాషన్ ఆభరణాల బ్రాండ్ అయిన కుశాల్ ఫ్యాషన్ జ్యువెలరీ భారతదేశంలో తన 50 వ స్టోర్‌ను గుంటూరులోని లక్ష్మీపురంలో మాజీమంత్రి మేకతోటి సుచరిత ప్రారంభించారు. స్టోర్ ప్రారంభ కార్యక్రమంలో మాజీ ఎంపి మోదుగుల వేణుగోపాల రెడ్డి పాల్గొన్నారు. మేకతోటి సుచరిత మాట్లాడుతూ సాంప్రదాయ, ఆధునిక డిజైన్ల నుంచి ట్రెండీ ఆధునిక డిజైన్ల వరకు అన్నిరకాల ఎంపికలు ఈ షోరూమ్‌లో లభిస్తాయన్నారు. కుశాల్ ఫ్యాషన్ జ్యువెలరీ మార్కెటింగ్ డైరెక్టర్ తన్సుఖ్ రాజ్ గులేచా మాట్లాడుతూ సరికొత్త ట్రెండ్లు, కొత్త వెరయిటీలు, ప్రత్యేకమైన, నాణ్యత కలిగిన డిజైనర్ ఫ్యాషన్ ఆభరణాలను అందుబాటులో ఉంటాయన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్లు దీపేష్ గులేచా, కుటుంబ సభ్యులు అశోక్ చోప్రా, అశోక్ హండియా పాల్గొన్నారు.

జీవో నెం.1ను రద్దు చేయాలి

ప్రజాశక్తి - మంగళగిరి : పెద్దకాకాని సెంటరులో అంబేద్కర్ బొమ్మ వద్ద సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్, జనసేన ,తెలుగుదేశం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జీవో నెంబర్ ఒకటి రద్దు చేయాలని సోమవారం సాయంత్రం నిరసన వ్యక్తం చేశారు. సిపిఎం మండల కార్యదర్శి నన్నపనేని శివాజీ సిపిఐ నాయకులు పుప్పాల సత్యనారాయణ తెలుగుదేశం పార్టీ నాయకులు వలివేటి మురళీకష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎలమందరావు జనసేన నాయకులు ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. ఎమర్జెన్సీ రోజులు గుర్తుకు వస్తున్నాయని అన్నారు. జీవో నెంబర్ 1 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు కే సత్యనారాయణ బి సాంబయ్య, యు శివయ్య, ఆర్ వెంకటేశ్వర్లు , ఏసు పాదం, రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

జీవో ప్రతులు దహనం

ప్రజాశక్తి- తెనాలి : ప్రజాస్వామ్య హక్కులను కాల రాసే విధంగా ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ ఒకటిని వ్యతిరేకిస్తూ ఆ జీవో ప్రతులను కాంగ్రెస్, సిపిఐ పార్టీల ఆధ్వర్యంలో దహనం చేశారు. స్థానిక మారిస్ పేటలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సమావేశమైన సిపిఐ ,కాంగ్రెస్ శ్రేణులు జీవో నంబర్ ఒకటిపై ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ చందు సాంబశివుడు మాట్లాడుతూ రాజకీయ పార్టీలు సభలు సమావేశాలు నిర్వహించటం సర్వసాధారణమన్నారు. ఈరోజు ప్రధానిగా మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్ పనిచేస్తున్నారంటే వారు కూడా సభలు సమావేశాలు నిర్వహించి ప్రచారాల ద్వారానే అధికారంలోకి వచ్చామన్న విషయం గుర్తుపెట్టుకోవాలన్నారు. సింగారావు మాట్లాడుతూ తక్షణమే జీవో నెంబర్ ఒకటిని రద్దు చేయాలని లేకుంటే ఆందోళనలు తీవ్రతరమౌయని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు పి నాగశౌర్య శశిధరరావు, బుల్లయ్య, ఆర్ ఎలమంద పాల్గొన్నారు.

శాస్త్రీయ భావాలే ప్రజాస్వామ్యానికి పునాది

ప్రజాశక్తి-గుంటూరు

శాస్త్రీయ భావాలే ప్రజాస్వామ్య పునాదని ఎమ్మెల్సీ ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం అంబేద్కర్ జాషువా ఫూలే పెరియార్ లిటరేచర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బ్రాడీపేటలోని జాషువా విజ్ఞాన కేంద్రంలో కవిరాజు త్రిపురనేని రామస్వామి చౌదరి పురస్కార సభ జరిగింది. కవి, జర్నలిస్టు విల్సన్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో మాణిక్య వరప్రసాద్ త్రిపురనేని రామస్వామి చౌదరి - శమకాలీనత అంశంపై మాట్లాడుతూ సమాజంలో పేరుకు పోయిన ఆశాస్త్రీయ భావాలపై, అగ్రకులాధిపత్యంపై త్రిపురనేని రామస్వామి చౌదరి గొప్ప సాంస్కతిక పోరాటం చేశారని తెలిపారు. కులాన్ని ప్రజాస్వామికరించడమే త్రిపురనేని భావి వారసుల కర్తవ్యమని తెలిపారు.కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుకా చంద్రశేఖర్ మాట్లాడారు. అనంతరం రాచపాళెం చంద్రశేఖరరెడ్డి, కొరివి వినయ్ కుమార్, పెనుగొండ లక్ష్మీనారాయణ, పాపినేని శివశంకర్‌లకు పురస్కారాలను అందించి, సన్మానించారు.కార్యక్రమంలో విరసం నాయకులు సీఎస్ఆర్ ప్రసాద్, ఫౌండేషన్ కార్యదర్శి బి.శ్యాంబాబు, కవి ఎస్.ఎం.సుభాని తదితరులు పాల్గొన్నారు.

కెఎల్‌యు విద్యార్థుల వితరణ

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

స్థానిక తాడేపల్లి మండలంలోని కెఎల్ డీమ్డ్ విశ్వవిద్యాయ విద్యార్థులు కెఎల్ సెంటర్ ఫర్ ఎక్స్టెన్షన్ యాక్టివిటీస్ (సి.ఈ.ఏ) వారి ఆధ్వర్యంలో పుస్తక్ దాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆత్మకూరులోని పిజిఎం అనాథ ఆశ్రమంలో, కాజాలోని కె సి వి లో నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. సెంటర్ ఫర్ యాక్షన్స్ ఆక్టివిటీస్‌లోని విద్యార్థులు రాసిన నోట్ బుక్ లలో కొన్ని కొన్ని కాళీ పేపర్‌ని కలెక్ట్ చేసి వాటిని నోట్ బుక్సుగా కుట్టి ఆ పుస్తకాలను వివిధ అనాథాశ్రమాల లోని పిల్లలకు పంపిణీ చేయడం జరిగిందని అని డీన్ స్టూడెంట్ ఆఫర్స్ డాక్టర్ సి.హెచ్. హనుమంతరావు తెలిపారు.

ఘనంగా మాజీమంత్రి సత్యనారాయణ వర్ధంతి

ప్రజాశక్తి - తెనాలి రూరల్

రాష్ట్ర మాజీ మంత్రి అన్నాబత్తుని సత్యనారాయణ వర్ధంతి వేడుకలు ప్రకాశం రోడ్డులోని ఎస్ఎన్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో సోమవారం నిర్వహించారు. ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు. తొలుత ఐతానగర్లోని సత్యనారాయణ సమాధి వద్ద ఎమ్మెల్యే తో పాటు కుటుంబ సభ్యులు, నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు గడ్డేటి సురేంద్ర, ఝాన్సీ వాణి దంపతులు సత్యనారాయణ చిత్రపటాన్ని ఎమ్మెల్యేకు బహుకరించారు. కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు, పట్టణ ప్రముఖులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలందించాలి : ఎమ్మెల్యే ఆర్కే

ప్రజాశక్తి - మంగళగిరి

డాక్టర్ వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్లలో మెరుగైన వైద్య సేవలు అందిస్తూ ప్రజలకు ప్రభుత్వ వైద్యం, వైద్యుల పట్ల నమ్మకం కల్గించేలా వైద్య ఆరోగ్య సిబ్బంది కృషి చేయాలని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి సూచించారు. సోమవారం ఆయన నగరంలోని రాజీవ్ గృహకల్ప డాక్టర్ వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్‌ను ఆకస్మికంగా సందర్శించారు. అర్బన్ హెల్త్ సెంటర్ లోని మౌలిక వసతులను పరిశీలించి రోగులకు అందిస్తున్న వైద్య సేవల వివరాలను వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ డీఈ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

తైక్వాండోలో మంగళగిరి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - మంగళగిరి

ఈ నెల 6 నుండి 8 వరకు తెలంగాణా రాష్ట్రం యూసఫ్ గూడా పరిధిలోని కోట్ల విజయభాస్కర రెడ్డి ఇండోర్ స్టేడియంలో జరిగిన ఫస్ట్ సౌత్ ఇండియా తైక్వాండో ఛాంపియన్ షిప్ 2022-23 పోటీల్లో గుంటూరు జిల్లా తరపున మంగళగిరి నగరానికి చెందిన అభి తైక్వాండో క్లబ్ నుండి వివిధ పాఠశాలలకు చెందిన 8 మంది విద్యార్థులు హజరై రెండు సిల్వర్ మెడల్స్ సాధించినట్లు కోచ్ చిల్లపల్లి నరేంద్ర తెలిపారు. ఈమేరకు సోమవారం మంగళగిరిలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జరిగిన జాతీయ స్థాయి టోర్నమెంట్ లో క్యాడిట్ కేటగిరిలో 9వ తరగతి విద్యార్థి షేక్ ఇస్మాయిల్ సిల్వర్ మెడల్, జూనియర్స్ విభాగంలో ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థిని ఈ.వేదశ్రీ సిల్వర్ మెడల్ సాధించినట్లు నరేంద్ర తెలిపారు.

దమరక నాగసాయిని అభినందిస్తున్న ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు తదితరులు

కర్రసాము విజేతకు ఎమ్మెల్సీ అభినందన

ప్రజాశక్తి - పెదనందిపాడు రూరల్

గుంటూరులో ఆదివారం జరిగిన అండర్-16 రాష్ట్రస్థాయి కర్ర సాము పోటీల్లో పెదనందిపాడు విద్యార్థి కొత్త దమరక నాగసాయి (చిలకలూరిపేట చైతన్య కళాశాల) బంగారు పతకం సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ మేరకు నాగసాయిని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు సోమవారం అభినందించారు. ఫిబ్రవరి 23, 24 తేదీల్లో రాజస్థాన్‌లోని జైపూర్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లోనూ ప్రతిభ చూపాలని ఆకాంక్షించారు. నాగసాయిని ప్రోత్సహించిన తల్లిదండ్రులు శ్రీధర్, నాగలక్ష్మి దంపతులను అభినందించారు.

మెషిన్ లెర్నింగ్‌పై వర్సిటీలో మూడ్రోజులు వర్క్‌షాప్

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 27, 28, 29 తేదీల్లో 'మెషిన్ లెర్నింగ్'పై వర్క్‌షాప్ నిర్వహిస్తామని సదస్సు డైరెక్టర్ డాక్టర్ కె.చైతన్య సోమవారం తెలిపారు. కృత్రిమ మేధ, మెసెన్ లెర్నింగ్, డీప్ లెర్నింగ్ వంటి వాటికి ప్రాధాన్యం పెరుగుతున్న నేపథ్యంలో ఇటువంటి కొత్త సాంకేతికలపై విద్యార్థులు పూర్తి అవగాహన కోసం సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ర్యాంకులు సాధించిన గీతాంజలి పాఠశాల విద్యార్థులు

ఫిట్-జీ పరీక్షల్లో గీతాంజలి విద్యార్థులకు ర్యాంకులు

ప్రజాశక్తి - వినుకొండ

న్యూఢిల్లీకి చెందిన ఫిట్-జీ గతనెల నిర్వహించిన ఎఫ్‌టిఆర్ ఇ-టెస్ట్ స్థానిక గీతాంజలి స్కూల్స్ విద్యార్థులు జాతీయ ర్యాంకులతో పాటు కన్సెషనల్ అవార్డులు పొందినట్లు ప్రిన్సిపల్ తేళ్ల కృష్ణవేణి సోమవారం తెలిపారు. జాతీయ స్థాయి పరీక్షలు ఇప్పటి నుండే రాయడం వల్ల భవిష్యత్తులో నీట్, ఐఐటీ, సివిల్స్ వంటి పరీక్షలు రాయడం సులువవుతుందని చెప్పారు. ర్యాంకులు సాధించిన వారిలో 5వ తరగతికి చెందిన శ్రీవిద్య 737వ ర్యాంకు, జూవిత 868వ ర్యాంకు, హేమ హర్షవర్ధన్ 902వ ర్యాంకు, 6వ తరగతికి చెందిన రేవన్ 330వ ర్యాంకును, తులసి విశ్వనాథ్ 576వ ర్యాంకు, అవినాష్ 936వ ర్యాంకు, 7వ తరగతికి చెందిన అఫ్రోజ్ 795వ ర్యాంకు, సంజన 868వ ర్యాంకు, ధరణి 936వ ర్యాంకు, 8వ తరగతికి చెందిన సాయి ప్రణీత్ 1069వ ర్యాంకు, బాలాశ్రీ సౌమ్య 2234వ ర్యాంకు, హప్సర్ 2802వ ర్యాంకు, 9వ తరగతికి చెందిన మనస్విని 1634వ ర్యాంకు, వర్షిత 1767వ ర్యాంకు, లహరి 1954వ ర్యాంకు,10వ తరగతికి చెందిన నవ్యశ్రీ 1359వ ర్యాంకు, సాత్విక్ 3603వ ర్యాంకు, ధార్మిక్ 4524వ ర్యాంకును సాధించినట్లు వివరించారు.

29 మంది యూనివర్సల్ విద్యార్థులకు ఉద్యోగాలు

ప్రజాశక్తి - మేడికొండూరు

మండలంలోని డోకిపర్రు యూనివర్సల్ ఇంజినీరింగ్ టెక్నాలజీ కాలేజీలో చెన్నయ్‌కు చెందిన స్టానడైన్ కంపెనీ ఆధ్వర్యంలో సోమవారం క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. కంపెనీ హెచ్‌ఆర్ ఎల్.శోభన పర్యవేక్షణలో రెండు దశలుగా ఎంపికలు చేపట్టగా మొదటి దశలో, రాత పరీక్ష నిర్వహించి ఉత్తీర్ణులైన వారికి, రెండవ దశలో టెక్నికల్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ ప్రక్రియల్లో 28 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని కాలేజీ సెక్రటరీ కరెస్పాండెంట్ రెవరెండ్ ఫాదర్ మర్రెడ్డి తెలిపారు. కళాశాలలో నిర్వహించిన టెక్నికల్ ట్రైనింగ్, ఆప్టిట్యూడ్ ట్రైనింగ్ విద్యార్థులకు ఎంతో ఉపయోగపడిందని ఈ సందర్భంగా ఆయన చెప్పారు. మెరుగైన ఉద్యోగం సాధించడానికి పాటించాల్సిన మెలకువలను ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ కేశవరెడ్డి వివరించారు.

ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులతో కళాశాల సెక్రెటరీ కరస్పాండెంట్ మర్రెడ్డి

గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

ఏర్పాట్లపై అధికారులతో సమీక్షలో పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా ఆవిర్భాంత తర్వాత ఈనెల 26వ తేదీన తొలిసారిగా నిర్వహించే గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులను పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్. శివశంకర్ ఆదేశించారు. ఏర్పాట్లపై కలెక్టరేట్‌లో సోమవారం సమీక్షించారు. వేడుకలు నరసరావుపేటలోని స్టేడియంలో నిర్వహిస్తామని, డయాస్ ఏర్పాటు, విఐపి గ్యాలరీ, మీడియా గ్యాలరీ పబ్లిక్ గ్యాలరీలు ఏర్పాటుకు ఇన్‌ఛార్జులను నియమించాలని చెప్పారు. శాఖల వారీగా అభివృద్ధి, సంక్షేమ పథకాలపై శకటాల ప్రదర్శనకు ఏర్పాట్లు చేయాలన్నారు. దేశభక్తిని చాటేలా సాంస్కృతిక కార్యక్రమాలుండాలని, సందర్శకులకు ఇబ్బందులేమీ లేకుండా చూడాలని చెప్పారు. వాహనాల పార్కింగ్ సమస్య రానివ్వొద్దన్నారు. ఉత్సవాలకు జిల్లా అధికారులంతా విధిగా హాజరుకావాలని చెప్పారు.

లబ్ధిదారునికి వాహన తాళాలు అందిస్తున్న పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్

జగనన్న బడుగు వికాసం ద్వారా నిరుద్యోగులకు చేయూత

జగనన్న బడుగు వికాసం పథకం ద్వారా నిరుద్యోగ యువతకు ప్రభుత్వం ఉపాధి కల్పిస్తుందని కలెక్టర్ చెప్పారు. జగనన్న బడుగు వికాసం ద్వారా లబ్ధిదారులకు మంజూరైన వాహనాలను ప్రారంభించారు. ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతి కోసం జిల్లాలో ప్రతినెలా 14వ తేదీన నిర్వహిస్తున్న నవోదయం కార్యక్రమం ద్వారా నరసరావుపేట ఐలాబజార్‌కు చెందిన రాజేష్ ఖన్నా హోండా అమేజ్, బొలెరో నియో వాహనాలకు జగనన్న బడుగు వికాసం పథకానికి దరఖాస్తు చేసుకోగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ.21.8 లక్షల రుణం మంజూరు చేసిందని, దీంతో బొలెరో నియో, హోండా అమేజ్ వాహనాలను లబ్ధిదారులు ఇచ్చామని చెప్పారు. ఈ పథకం ద్వారా లబ్ధిదారునికి 45 శాతం సబ్సిడీ, 15 శాతం లబ్ధిదారిని వాటాగా వాహనాలు అందిస్తామన్నారు. కార్యక్రమాల్లో జెసి శ్యాంప్రసాద్, డిఆర్‌ఓ వినాయకం, జిల్లా పరిశ్రమల శాఖాధికారి వెంకటేశ్వరరావు, ఎల్‌డిఎం వెంకటేశ్వర్లు, డిఆర్‌డిఎ పీడీ బాలునాయక్, హార్టికల్చర్ అధికారి జాన్‌బెన్నీ, సాంఘిక సంక్షేమ శాఖాధికారి ఓబుల నాయుడు, నవోదయం నోడల్ అధికారి సంజీవరావు పాల్గొన్నారు.

డివైఎఫ్‌ఐ కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-గుంటూరు

అందరికీ ఉపాధి కల్పించాలని భారత ప్రజాతంత్ర యువజన సంఘం (డివైఎఫ్‌ఐ) చేస్తున్న పోరాటాలు, కృషి అభినందనీయమని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అన్నారు. డివైఎఫ్‌ఐ 2023 కేలండర్‌ను బ్రాడీపేటలోని సంఘం కార్యాలయంలో లక్ష్మణరావు సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా డిఎస్‌సి విడుదల చేస్తామని ఇంత వరకూ ఒక్క నోటిఫికేషన్ ఇవ్వలేదని, 2018 నుండి గ్రూప్స్ నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదని అన్నారు.

కేలండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, డివైఎఫ్‌ఐ, ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

ఇటీవల ప్రకటించిన ప్రకటించిన ఎస్‌ఐ, కానిస్టేబుల్ పోస్టులకూ డివైఎఫ్‌ఐ, ఇతర అనేక సంఘాలు పోరాడాయని గుర్తు చేశారు. పోరాటాల ద్వారానే ఉద్యోగాల నోటిఫికేషన్లు సాధించుకోగలమని ఉద్ఘాటించారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2.5 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని కోరారు. డివైఎఫ్‌ఐ జిల్లా కన్వీనర్ వై.కష్ణకాంత్ మాట్లాడుతూ సంఘం మహాసభల్లో నిర్దేశించుకున్న కర్తవ్యానికి అనుగుణంగా నూతన సంవత్సరంలో నిరుద్యోగం, డ్రగ్స్ నిర్మూలనకు పోరాటం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆదిత్య ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ ప్రణయ్, డివైఎఫ్‌ఐ నాయకులు బాషా, ఎం.కిరణ్ కబీర్, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి ఎం.కిరణ్, నాయకులు సుధీర్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మాచర్ల

మాచర్ల పరిసర ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు పడిపోయి చలి తీవ్రత పెరిగింది. తెల్లవారుజామున తీవ్రమైన పొగమంచు వల్ల ఎదురుగా వచ్చే వాహనాలు సైతం కనిపించడం లేదు. నియోజకవర్గం పరిధిలో అటవీ ప్రాంతం అధికంగా ఉండటం, నది తీర ప్రాంతం కావడమే ఇందుకు కారణంగా తెలుస్తోంది. చలి తీవ్రతతో వృద్ధులు, చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారు. బస్టాండ్, రైల్వే స్టేషన్స్‌లో సమీపంలో ఆరుబయట నిద్రించే యాచకులు గజగజ వణుకుతున్నారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో సంక్షేమ హాస్టళ్లలో సమస్యలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని స్థానికులు కోరుతున్నారు.

బహుమతులు సాధించిన ఎన్నార్ై కాలేజీ విద్యార్థులను అభినందిస్తున్న వైస్ ప్రిన్సిపాల్ శ్రీహరిరావు, తదితరులు

పాలిటెక్నిక్ స్పోర్ట్స్‌మీట్‌లో ఎన్నారై విద్యార్థులకు బహుమతులు

ప్రజాశక్తి - మేడికొండూరు

కృషి, పట్టుదలతో లక్ష్యంవైపు పయనించాలని క్రీడాకారులకు ఎన్నారై ఐటి ఇంజినీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీహరిరావు సూచించారు. గుంటూరు బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో ఇటీవల నిర్వహించిన పాలిటెక్నిక్ స్పోర్ట్స్ మీట్‌లో విశదల అడ్డరోడ్డు వద్ద గల ఎన్‌ఆర్‌ఐ ఐటి ఇంజినీరింగ్ కళాశాల పాలిటెక్నిక్ విద్యార్థులు బహుమతులు సాధించారు. వీరి అభినందన సభ కాలేజీలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీహరిరావు మాట్లాడుతూ విద్యతో పాటు, క్రీడల్లోనూ విద్యార్థులు రాణించాలన్నారు. అందుకే తమ కాలేజీలో క్రీడలను ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. ఇటీవల పోటీల్లో ఆర్.రసూల్ టేబుల్ టెన్నిస్ సింగిల్స్‌లో ద్వితీయ బహుమతి, డబుల్స్‌లో గొట్టిపాటి రవికుమార్‌తో కలిసి మరో బహుమతి సాధించినట్లు చెప్పారు. షార్ట్‌పుట్‌లో రసూల్ తృతీయ స్థానం పొందారన్నారు. వీరికి శిక్షణిచ్చిన పీడీ విశ్వనాథ్‌సాయిని ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో పాలిటెక్నిక్ విభాగ ప్రిన్సిపాల్ పి.రవికుమార్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.